ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 09, జనవరి 2026 16 పేజీలు



# ప్రశాంతంగా టెట్ పరీక్షలు

**కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, జనవరి 8 ప్రభాతవార్త: టెట్-2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్

16వ పేజీలో...

# శృతిమించుతున్న.. సిండికేట్

**పాల్వంచ, ప్రభాతవార్త:** గుడిలో దేవుడి పేరు చెప్పి లింగాన్ని మింగేసిన చందంగాఖి ఉంది... పాల్వంచ బూడిద వ్యవహారం. సిండికేట్ పేరుతో పెద్ద మనుషులు కొత్త పందాకు తెర లేపారు. తాము అడిగినంత ఇవ్వకపోతే చిన్న వ్యాపారులపై తమ ప్రతాపం చూపిస్తున్నారు. వారి లారీలు రోడ్డుపై తిరగకుండా వాటిని ఎక్కడికి అక్కడ ఆపివేస్తూ అధికారులతో చెకింగ్లు చేయిస్తూ ముప్పు తిప్పలు పెడుతున్నారు. పెద్దమనుషుల ఒత్తిడితో ఏం చేయాలో తెలియక నానా యాతన పడుతున్నారు. దీనికి తోడు అధికార బలం అంగబలం ఎక్కువగా ఉండటంతో వారి ఆగడాలు మరింత శ్రుతి మించి పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

- సిండికేట్ పేరుతో ఘరానా మోసం...
- బలవుతున్న చిన్న కాంట్రాక్టర్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులకు ఇచ్చేందుకు రూ.30 లక్షలు...?
- ముక్కుపిండి మరి వసూళ్లు చేస్తున్న బడా వ్యాపారులు...
- పెద్దమనుషుల ఒత్తిడితో చిన్న కాంట్రాక్టర్లు ఉక్కిరిబిక్కిరి

## బూడిదలో లక్షల వసూళ్లు...



అధికారులకు ఇవన్నీ తెలిసిన గాని సిండికేట్ దందాను ఆడుకోవడంలో వెనుకంచి వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదేమిటి అని అడిగితే సిండికేట్ వ్యవహారం తమకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. పెద్ద మనుషుల వ్యవహారంతో చిన్న చిన్న కాంట్రాక్టర్లు బలవుతున్న పట్టించుకోకుండా వారి వైపే కొమ్ము కాస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బూడిద వివాహంలో జరుగుతున్న నయా దండ

2వ పేజీలో...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అర్హులైన దివ్యాంగులకు పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ
- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు
- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2వ పేజీలో...

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ

**ఖమ్మం జనవరి 08, ప్రభాతవార్త**

జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం

# పట్టణంలో పేట్రేగిపోతున్న.. గంజాయి బ్యాచ్‌లు

- యువతను చెడుతోవకు ప్రోత్సహిస్తున్న.. రాజకీయం..
- కళ్లెదుటే అన్ని జరుగుతున్నా స్పందించని యంత్రాంగం

గంజాయి మత్తు యువతను పెడుత్రోవ పట్టిస్తున్నదన్న సామాజికవేత్తల ఆవేదనలకు ఇక్కడ విలువ లేకుండా పోయింది... దేశ భవిష్యత్తుకు పునాదులుగా మారాల్సిన యువత చిన్నతనంలోనే గంజాయి మత్తుకు బానిసలుగా మారి జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారు... ఇదే అదనుగా భావించిన కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వారిని మత్తు రూపంలో ప్రోత్సహిస్తూ ఆధిపత్య ధోరణికి హెచ్చరికలుగా నిలుస్తున్నారు... మధిర రాజకీయాల్లో కొత్త పోకడలకు వేదికలుగా మారుతున్న పరిస్థితులు రెండు దశాబ్దాల మధిర చరిత్రపై ..ప్రస్తుత మత్తు..పరిస్థితులు మాయని మచ్చగా నిలువనున్నాయా అన్న సందేహాలకు.. అవుననే అభిప్రాయాలు వెల్లడవుతున్న పరిస్థితులు ఉన్నాయి.



(మధిర, ప్రభాతవార్త)

2వ పేజీలో...

# గుప్పుమంటున్న గుడుంబా



16 లో..

# శృతిమించుతోన్న సిండికేట్

**(మొదటి పేజీ తరువాయి..)**

అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

### శృతిమించుతోన్న సిండికేట్...

పాల్వంచ బూడిద తరలింపు వ్యవహారంలో సిండికేట్ దందా శృతిమించుతోంది. ఈ సిండికేట్ పెద్దమనుషుల ఒత్తిడితో చిన్న కాంట్రాక్టర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు, జెన్కో అధికారులు, మరియు రవాణా శాఖ అధికారులకు వాటాలు పంచుతున్న సిండికేట్ పెద్దల అక్రమాలకు ఎదురు నిలవలేక చిన్న కాంట్రాక్టర్లు మోనంగా ఉండిపోతున్నారు. బూడిద తరలింపుకు సంబంధించి జెన్కో నుంచి సేల్ ఆర్డర్లు తీసుకున్నవారు సుమారు 60 మంది మాత్రమే ఉండగా, సిండికేట్ పెద్దలు మాత్రం 150కి పైగా వాటాలు డిసైడ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అనుమతులు ఉన్న చిన్న కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. సిండికేట్ దందాపై చిన్న కాంట్రాక్టర్లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదులు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. జెన్కో నుంచి చట్టబద్ధంగా అనుమతులు పొందిన కొంతమంది కాంట్రాక్టర్లు సిండికేట్‌లో చేరడానికి నిరాకరించడంతో, వారి వద్ద ఉన్న బూడిద తరలింపుకు సంబంధించిన బుక్స్‌ను బలవంతంగా లాక్కున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సిండికేట్ పేరుతో ఘరానా మోసం...

గత సంవత్సరం ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్లు చెప్పి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేశారని బూడిద తరలింపు కాంట్రాక్టర్లు బహిరంగంగానే వాపోతున్నారు. ఇప్పుడు మళ్లీ 'సిండికేట్' పేరుతో లక్షల రూపాయల మేర వసూళ్లు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పోలీస్ శాఖ గానీ, జెన్కో అధికారులు గానీ "మాకు ఏమి తెలియదు" అని చెప్పడమే కొసమెరుపుగా మారిందని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఓ సినిమాలో చోరీచేసిన నగలను.. ముగ్గురు కలిసి వాటా పంచుకోవాలని చూడగా అప్పుడే హీరో వచ్చి నాకు కూడా ఇవ్వాలని... నీకు.. నాకు.. నీకింత... నాకింత... అనుకొని వాటాలు పంచుతున్న సన్నివేశమే ఇప్పుడు సిండికేట్ లో కూడా తారసపడుతోంది. ఎవరైనా సిండికేట్ లోకి రాకపోతే ఆ కాంట్రాక్టర్ ని టార్గెట్ చేసుకొని అతన్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఈ నేపథ్యంలో గతంలో గొడవలు జరిగిన సంఘటన కూడా లేకపోలేదు ఒక కాంట్రాక్టర్ ఏకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తనను వేధిస్తున్నారని తనపై తీవ్రవంతులు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విధితమే.

### కేటీపీఎస్ బూడిద సిండికేట్ లీలలు...

కేటిపిఎస్ 5, 6, 7 దశల కర్మాగారాల్లో ఉన్న బూడిద తరలింపు కోసం సుమారు 20 కంపెనీలు సొసైటీలుగా ఏర్పడ్డాయి. ఈ సొసైటీలు ధర పెంచి అమ్ముకునేందుకు సిండికేట్ ఏర్పాటు చేసుకున్నాయి.

ఈ సిండికేట్ లో 150 కంటే ఎక్కువ వాటాలు డిసైడ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి, అయితే కేటీపీఎస్ నుంచి సెల్ ఆర్డర్లు తీసుకున్నవారు కేవలం 60 మంది మాత్రమే ఉన్నారు. చిన్న కాంట్రాక్టర్లపై ఒత్తిడి: సిండికేట్ పెద్దలు ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక మంత్రి, జెన్కో అధికారులు, పోలీస్, రవాణా శాఖ అధికారులతో వాటాలు పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఒత్తిడి కారణంగా చిన్న కాంట్రాక్టర్లు తమ బుక్స్ బలవంతంగా లాక్కుని, తీవ్ర నష్టానికి గురవుతున్నారు. అక్రమ లాభాలు: జెన్కో నుంచి టన్ను రూ.50 ధర చొప్పున అందిస్తుండగా, నిర్వాహకులు రూ.30 కలపడంతో రూ.80 అవుతుంది. మార్కెట్ ధర రూ.200 వరకు పెంచి విక్రయిస్తున్నారని వార్తలు చెబుతున్నాయి. దీని వల్ల రోజుకు 5 లక్షలకు పైగా అక్రమ లాభాలు వస్తున్నాయని అంచనా. పోలీస్/జెన్కో వైఖరి: ఫిర్యాదులు చేసినప్పటికీ పోలీసులు "మాకు ఏమి తెలియదు" అని తప్పించుకుంటున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. జెన్కో విజిలెన్స్ అధికారులు కూడా నిద్రలో ఉన్నట్లు కనిపిస్తున్నారు.

### అందరిని చూసుకుంటున్నాం అంటూ 40 లక్షలు...

సిండికేట్ ఏర్పడిన తర్వాత అందరి మేనేజ్ చేయాలి అధికారులు ఎవరూ అడ్డు చెప్పకుండా వారికి ఎంతో కొంత చెప్పాలి అంటూ పెద్ద మనుషులంతా కలిసి భారీగానే వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అందర్నీ చూసుకోవాలి అంటూ సుమారు 40 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి అవినీతిలు జరిగిన అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడకుండా ఉండేందుకు ఈ డబ్బును వారికి ఇవ్వడం జరుగుతుందని సిండికేట్ తెలపడంలో ఆంతర్యమేమిటని కేవలం అధికారులకు ఇవ్వడానికే ఇంతని వసూలు చేస్తే మరి...

వీరి వాటా ఎంత అంటూ చిన్న చిన్న కాంట్రాక్టర్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించి సిండికేట్ అరాచకాల నుంచి చిన్నచిన్న కాంట్రాక్టర్లకు ఉపశమనం కల్పించాలని కోరుకుంటున్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు. నూతన మీసేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమస్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ. డా. వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జంతు వధ శాలను పునరుద్ధరించాలి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

## ఖాజీపేట కమేలా ను క్షేత్ర స్థాయిలో పరిశీలన

**వరంగల్ సిటీ జనవరి 8 ప్రభాతవార్త**

ఖాజీపేట లో గల జంతు వధ శాల (కమేలా)ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గురువారం బల్దియా పరిధి 63 వ డివిజన్ పరిధి లోగల కమేలా, 28 వ డివిజన్ ఇంతేజాజ్ గంజ్ ప్రాంతం లో మేయర్ శానిటేషన్ తనిఖీలు చేశారు. ప్రతి కమర్షియల్ దుకాణానికి టైం షెడ్యూల్ కేటాయించి చెత్త సేకరణ జరపాలని ఎవరైనా దుకాణ దారులు చెత్తను రోడ్డుపై వేస్తే పెనాల్టీ లు విధించాలని అన్నారు. అనంతరం ఖాజీపేట లో గల కమేలా తో పాటు ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు, స్లాటర్ హౌస్ (కమేల) ను పరిశీలించి అధికారుల ఆదేశించిన మేయర్ పూర్తి స్థాయిలో జంతు వధ శాలను పునరుద్ధరించాలని అన్నారు. సమీపం లో గల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అందులో ఏలాంటి నిర్మాణం చేపడితే ఉపయుక్తంగా ఉంటుందనే విషయాన్ని ఇంజనీరింగ్ అధికారులు నిర్ధారించాలన్నారు.

# పట్టణంలో పేట్రేగిపోతున్న.. గంజాయిబ్యాచ్‌లు

**( మధిర, ప్రభాతవార్త)**

పోరాటాల పురిటి గడ్డగా మధిర చరిత్ర అజరామరం... మహా నాయకులు యోధులు మేధావులకు కళాకారులకు జన్మనిచ్చిన గడ్డ మధిర... ఖండాంతరాలకు వ్యాప్తి చెందిన మానవ వనరులు దేశ చరిత్రలో రాజకీయ చతురతను చాటి చెప్పిన నాయకుల ఘనత ఈ ప్రాంతానిది అంటే అతిశయోక్తి కాదేమో.. అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగిన మధిర రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమ పోరాటం తొలిగుమ్మంగా ఉద్యమ స్ఫూర్తికి అడిగేసి మరోమారు తన ఖ్యాతిని చరిత్రలో తన పేరును చిరస్థాయిగా నిలుపుకుంది...

ఇలాంటి మధిర నుండి భావితరాలకు మానవ వనరులుగా నిలవాల్సిన యువత ప్రాస్చత్య నాగరికత ప్రభావంతో వింత పొగడలు తొక్కుతోంది... జల్సాలు మత్తు పదార్థాలకు ప్రత్యేకించి గంజాయి డ్రగ్స్ కు పరోక్షంగా ముగ్గు చూపుతూ క్రమేనా వాటికి బానిసలుగా మారడం ఇటీవల పెరిగిపోయింది... గతంలో విద్యారంగం నామమాత్రంగా ఉన్న పరిస్థితుల్లో సామాజిక ఆర్థిక అంశాల నేపథ్యంలో నాటి పెద్దల చెప్పు చేతలకు తలొగ్గిన రీతిలోనే నేటి ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న స్థితిలో కూడా మత్తుకు దాసోహమైన బానిసత్వంతో కొంతమంది రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగి జీవితాన్ని ఛిద్రం చేసుకుంటున్న పరిస్థితులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మత్తు సేవించిన తర్వాత అదుపుతపుతున్న మనసుతో చేస్తున్న వింత పోకడలు దౌర్జన్యపు చర్యలు దాడులకు వెనుక అడుగు వేయని స్థితులు నిత్యకృత్యంగా మారి పేట్రేగిపోతున్న పరిస్థితులు ఇటీవల పట్టణంలో వెలుగు చూస్తుండడం పరిపాటిగా మారింది.. గంజాయి డ్రగ్స్ కు యువతను ప్రభావితం కాకుండా చూసే చర్యలకు ప్రభుత్వాలు ఎన్ని రకాలైన కార్యక్రమాలు చేపడుతున్న క్షేత్రస్థాయిలో వాటి అమలు మృగ్యంగా నిరక్ష ్యంగా మారడంతో యువత చెడుదారులు తొక్కే అవకాశాలు విరివిగా మారుతున్నాయి... ఈ వ్యసనానికి అలవాటు పడిన యువత అది లేకుంటే గంజాయిని సేవించకుంటే బ్రతకలేని పరిస్థితికి దిగజారడంతో వీరి జీవితాలపై కొండంత ఆశలతో ఉన్న తల్లిదండ్రుల పరిస్థితి బానిసలుగా మారిన తమ పిల్లలను చూసి కన్నీరు మున్నీరవుతున్న పరిస్థితులు. దశాబ్దం క్రితం గుడుంబా బారిన పడి 30 ఏళ్లు దాటకుండానే యువకులు గతించి పోవడంతో చిన్నతనంలోనే దూరమైన ఎందరో మహిళల పరిస్థితిని చూసిన ఈ ప్రాంతం ప్రస్తుతం గంజాయి డ్రగ్స్ ప్రభావానికి లోనైన యువతతో ఆందోళన చెందుతుంది.. రాజకీయం మాటున మత్తుకు ప్రోత్సాహం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితోమోడల్ పట్టణంగా రూపాంతరం చెందేందుకు అడుగులు వేస్తున్న మధిర పట్టణం మత్తు పదార్థాల బారిన పడిన యువత కు కేరాఫ్ గా మారుతోంది.. ఈ వ్యసనాలకు అలవాటు పడిన యువత పేద మధ్యతరగతి దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే కావడంతో దీనిపై కఠినమైన చర్యలు తీసుకునే పరిస్థితులు చేయి దాటిపోయాయి అన్న సమాధానాలు పోలీసులు వ్యక్తం చేస్తుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. మత్తు సేవించకుంటే మనగడే కష్టంగా మారిన పరిస్థితులు ఆ మత్తును సేవించాలంటే కావలసిన డబ్బు దొరకని పరిస్థితులు యువతను పెడుదారులకు ఆకర్షితులను చేస్తున్న పరిస్థితి. దీనిని ఆసరా చేసుకున్న కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం యూత్ కు ఐకాన్ గా నిలిచి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రోత్సహిస్తుండడం ఇటీవల కొంత కాలంగా ఆందోళనలకు గురి చేసే పరిస్థితికి దారితీస్తోంది. మత్తులో ఏం చేస్తున్నాడు ఏం చేస్తే మంచిదో చెడో తెలియని స్థితిలో నాయకుడు చెప్పిందే వేదం గా సదరు నాయకుడికి వ్యతిరేకుల పట్ల దాడులకు దిగుతున్న పరిస్థితి కొనసాగుతోంది.. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న కొద్దికాలంలోనే మధిర పట్టణం గ్యాంగులకు పుట్టినిల్లుగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశం ఉందంటూ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుంది.

### గంజాయి.. దారులను అడ్డుకునే చర్యలేవి..

చాప కింద నీరులా గంజాయి విక్రయాలకు డ్రగ్స్ విక్రయాలకు కేంద్రంగా మారుతున్న మధిరలో ఈ వ్యవహారాన్ని అడ్డుకునే వ్యవస్థ లేకపోవడం ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి.. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు పోలీస్ శాఖ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు ఎన్ని ఉన్నా అంతరాష్ట్ర సరిహద్దుగా ఉన్న మధిర ప్రాంతానికి విభిన్నదారుల్లో వస్తున్న గంజాయి మత్తు పదార్థాలు బానిసలుగా మారిన యువతకు సమయానుకూలంగా సరఫరా అవుతూనే ఉన్నాయి. ఎన్నికలప్పుడే రాజకీయాలు అన్న పరిస్థితులకు భిన్నంగా అంది వచ్చిన అవకాశాలనే ఆసరా చేసుకోవాలన్న కొంతమంది రాజకీయ నాయకులు ప్రలోభాలకు యువత బంధీగా మారడం కొంత ఆవేదనను మిగులుస్తోంది. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత పట్ల పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నీరు కారుస్తున్న పరిస్థితుల నుండి ఇప్పటికైనా రాజకీయం మాటున జరుగుతున్న తోడ్పాటు సహకారాలను తగ్గించి ఆ యువతే ఈ ప్రాంత భవిష్యత్తుకు పునాదులుగా చేసేందుకు రాజకీయ నాయకులు మనసు మార్చుకొని వ్యవహరించాలని తల్లిదండ్రులు ఆవేదన తో వేడుకుంటున్నారు. ఇదేక్రమంలో నియంత్రించవలసిన వ్యవస్థలు కూడా తమ విధి నిర్వహణను బాధ్యతాయుతంగా చేపట్టాలని మధిరను డ్రగ్స్ గంజాయి రహిత పట్టణంగా నియోజకవర్గంగా మార్చేందుకు కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

### ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం: (సిఐ దోమల రమేష్)

గంజాయి మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించాము. గంజాయి అమ్మకాలు సేవించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. తల్లిదండ్రులతోపాటు ప్రజలు మత్తు పదార్థాలకు సంబంధించి తెలిసిన సమాచారం అందించి నిర్మూలన చర్యల్లో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలి.

## నాణ్యమైన విద్య, భోజనంలో రాజీ పడొద్దు

**నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం అందించటంలో ఏమాత్రం రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి వెల్లడించారు. గురువారం మంగాపురతండా గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను



పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం హాజరు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. అనంతరం, విద్యార్థులతో కలిసి ఆమె మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులను భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన ఎలా ఉందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధీరావత్ అశోకరాణి మాట్లాడుతూ విద్య, భోజనంలో ఎలాంటి నిర్లక్ష ్యం చేయవద్దని ఆమె చెప్పారు. విద్య బోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యార్థులు ఇంటి వద్ద తినే విధంగానే వారికి సౌకర్యాలు కల్పించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట సొసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, ఖిగోత్రియా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో సకల పిల్లలకు సౌకర్యాలు..

### చౌటపల్లి సర్పంచ్ మక్కా రామకృష్ణ

**కూసుమంచి, జనవరి 8 (ప్రభాతవార్త ) :**
అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తుందని చౌటపల్లి గ్రామ సర్పంచ్ మక్కా రామకృష్ణ అన్నారు. గురువారం గ్రామంలోని అంగనవాడి సెంటర్లో సూపర్వైజర్ పుష్పలత ఆధ్వర్యంలో విద్యార్థులకు మంజూరైన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ నందిపాటి ఉషారాణి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్య ప్రారంభానికి ముందు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. గర్భిణీ బాలింతల కోసం ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రీ ప్రైమరీ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అంతా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అందుకు తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సబ్ సెంటర్ వైద్యులు తిరుపతి, ఏఎన్ఎంలు రాణి, అరుణ, అంగన్వాడీ టీచర్ ఎండి వహీదా బేగం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామభద్రం, ఆశాలు డి విజయ, జే పుల్లమ్మ, అంగన్వాడి ఆయా పార్వతమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## చేపలను స్వాధీనం చేసుకున్న కలకోట మత్స్య సహకార సంఘం

**బోనకల్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోనే కలకోట గ్రామ పరిధిలోని ఊర చేపల చెరువులో బుధవారం రాత్రి దొంగతనంగా చేపలు పట్టేందుకు దొంగలు చేసిన ప్రయత్నాన్ని మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి సమయంలో చెరువులోకి చొరబడి పెద్ద ఎత్తున చేపలను



పట్టేందుకు కొంతమంది దుండగులు ప్రయత్నించినట్లు సభ్యులు తెలిపారు. అనుమానాస్పద కదలికలను గమనించిన గ్రామస్తులు వెంటనే చెరువు వద్దకు చేరుకుని దొంగలను తరిమికొట్టారు.అయితే వారు ఉపయోగిస్తున్న వలలు, బుట్టలు, ఇతర చేపల వేట సామగ్రిని గ్రామస్తులు స్వాధీనం చేసుకున్నారు. దుండగులు మాత్రం చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. దొంగల నుంచి చేపలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. గత కొంతకాలంగా చేపల చెరువులపై దొంగల కన్ను పడుతుండటంతో సహకార సంఘ సభ్యులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నామని వాపోయారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెరువులకు భద్రత కల్పించాలని, రాత్రివేళల్లో గస్తీ పెంచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించినట్లు సహకార సంఘ సభ్యులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టి దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ట్రాక్టర్ పల్టీ: యువకుడి దుర్మరణం ..

### రింగిరెడ్డిపల్లి శివారులో ప్రమాదం.. ..

### ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు వదిలిన వంశీ

**ములకలపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త :**
మండలంలోని రింగిరెడ్డిపల్లి శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అశ్వరావుపేట మండలానికి చెందిన ఓ



యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వరావుపేట మండలం నారావారి గూడెం గ్రామానికి చెందిన సిద్దెల వంశీ (23) తన తండ్రి ప్రసాద్కు చెందిన ట్రాక్టర్పై ములకలపల్లి నుండి వెంకటాపురం వైపు వెళ్తున్నాడు.రింగిరెడ్డిపల్లి శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఆ సమయంలో డ్రైవర్ పక్కనే కూర్చున్న వంశీపై ట్రాక్టర్ ఒక్కసారిగా పడటంతో అతనికి తీవ్ర రక్తగాయాలయ్యాయి.

స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం అతడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే, మార్గమధ్యంలోనే వంశీ పరిస్థితి విషమించి మృతి చెందాడు. 23 ఏళ్ల వయసులోనే యువకుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.మృతుని భార్య గీతాంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):**
రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.



నేలకొండపల్లి మండలం లోని మంగాపురతండా కు చెందిన గుగులోత్ రామారావు (47) అనే వ్యక్తి గురువారం బైక్ పై ఖమ్మం వెళ్లి ఇంటికి తిరిగి వెళ్తుండగా మార్గమధ్యం లోని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద కు రాగానే ఆటో ఢీకొట్టింది. దీంతో గుగులోతు రామారావుకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు ఇక్కడి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ప్రధమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## ములకలపల్లిలో కొండగొర్రె వేట: నలుగురు నిందితుల అరెస్ట్

**ములకలపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలో వన్యప్రాణి వేటగాళ్లపై అటవీ శాఖ అధికారులు గురువారం మెరుపు దాడి నిర్వహించారు. అడవిలో కొండగొర్రెను వేటాడి, దాని మాంసాన్ని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా



పట్టుకున్నారు. ములకలపల్లిలోని ఒక నివాసంలో వన్యప్రాణి మాంసం విక్రయాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. సదరు ఇంటిపై ఆకస్మికంగా దాడి చేయగా, అక్కడ వేటాడి చంపిన కొండగొర్రె మాంసం లభ్యమైంది. అధికారులు వెంటనే ఆ మాంసాన్ని స్వాధీనం చేసుకుని, విక్రయానికి పాల్పడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఫారెస్ట్ రేంజ్ అధికారి యం. రవి కిరణ్ మాట్లాడుతూ, నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం1972 కింద కేసులు నమోదు చేసి, వారిని రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు."వన్యప్రాణులను వేటాడటం లేదా వాటి శరీర భాగాలను విక్రయించడం చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రజా బాట ప్రోగ్రాంలో విద్యుత్ కేబుల్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**దమ్మపేట రూరల్ జనవరి 8 (ప్రభాతవార్త :**
రంగువారి గూడెం పంచాయతీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృషితో ప్రజాపాట ప్రోగ్రాం సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా వెంకటాపురం, కొత్తూరు, ఆకినేపల్లి, మారప్పగూడెం గ్రామాల్లో 10 లక్షల రూపాయలతో పాడైన కేబుల్ 25 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్ కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ దీని ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపరచడం, విద్యుత్తు కొరతను తగ్గించడం, గ్రామాల్లో అభివృద్ధిని పెంపొందించడం



జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారేను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల గురించి అవగాహన ర్యాలీ




**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** భద్రాచలం మండలం 2వ విడత సీఎం కప్, 202526 గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించు 29 క్రీడా అంశములపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా భద్రాచలం గ్రామ పంచాయితీ సర్పంచ్ పూనెం కృష్ణ, జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామా రెడ్డి క్రీడా జ్యోతి వెలిగించి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని వారియొక్క నైపుణ్యాన్ని పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగావేపట్టిన క్రీడలను గ్రామ స్థాయి నుండి గ్లోబల్ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని, క్రీడలలో గెలుపు ఓటమి లు సహజమని, క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగవలెనని సూచించారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు కొరకు ఆన్లైన్ వెబ్సైటు: హెచ్టిపిపిఎస్ :// ఎస్ ఏ టి జి .తెలంగాణ. జి ఓ వి.ఇన్/సిఎంకప్/ 5 క్యూ ఆర్ కోడ్ ద్వారా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెనని తెలియజేశారు.మండల స్థాయిలో ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు క్రీడలు నిర్వహించుట జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. నారాయణ మండల విద్యా శాఖ అధికారి టి.రమ, తహసిల్దార్ డి .వెంకటేశ్వర్లు, భద్రాచలం పట్టణ ఎస్సై రామ కృష్ణ, వార్డ్ సభ్యులు, అధికారులు ,క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు

– అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఉమర్ ఫరూక్ రాజశేఖర్ రెడ్డి



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఉమర్ ఫరూక్ రాజశేఖర్ రెడ్డి లు తెలిపారు. బూర్గం పహాడ్ మండల పరిధిలో గురువారం పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా నంబర్ ప్లేట్ లేని నూతన వాహన యజమానికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు.హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్ ధరించాలని మొదటి తప్పుగా పరిగణించి హెల్మెట్ తప్పనిసరి పెట్టుకోవాలని ఈసారి హెల్మెట్ లేకుండా కనిపిస్తే జరిమానా విధిస్తామని వాహనదారులను హెచ్చరించారు. అలాగే నెంబర్ ప్లేట్ లేని వాహనాల లో అక్రమంగా గంజాయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని నూతనంగా వాహనాలు కొనుగోలు చేసిన వారు తప్పనిసరిగా వాహన రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే నంబర్ ప్లేట్ ను పెట్టుకోవాలని తెలిపారు. వేరే వారి వద్ద పాత వాహనాలు కొనుగోలు చేసే వారు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఉండే విధంగా చూడాలని సి బుక్కు తమ పేరుకు మార్పు కోవాలని నెంబర్ ప్లేట్ లేని వాహనాలను కొనుగోలు చేయొద్దని సూచించారు. వాహన తనిఖీలలో ఆర్టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

– ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు



**చర్ల,జనవరి 8,( ప్రభాతవార్త ):**
కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.గురువారం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి ౖ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం 29 మందికి 3,23,364 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు.లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు ఏవో లావణ్య మేజర్ పంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం ఉప సర్పంచ్ కాపుల కృష్ణ కాంగ్రెస్ నాయకులు పరుమారి రవి చీమలమర్రి మురళీ లంకరాజు బ్రహ్మానందరెడ్డి సతీష్ ముమ్మనేని అరవింద్ వార్డు సభ్యులు గుండేపూడి బాస్కర రావు చీమకుర్తి భద్రం వల్లె శ్రీకాంత్ చింతా నాగబాబు రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల నూతన కమిటీ ఎన్నిక



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారుల నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది జిపిఓ ఏ టి జి రాష్ట్ర కార్యదర్శి బర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగిన ఒక సమావేశంలో దుమ్ముగూడెం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కురసం శ్రీనివాసరావు మైపా చంద్రరావులతోపాటు ఉపాధ్యక్షుడిగా చెట్టి కొండయ్య కోశాధికారిగా మావునూరి శ్రీనివాసరావు కార్యదర్శిగా బోడ వెంకటేశ్వరరావు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాదరి జగదీష్ లను ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా కుర్సం రామకృష్ణ సలహాదారులుగా కల్లూరి వెంకటేశ్వర్ రావు గజ్జల నరసింహారావు లు వ్యవహరిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిజిటిఏ జిల్లా కార్యదర్శి తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ భరణిబాబు టి జి ఎస్ ఆర్ ఏ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరావు పలువురు జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

– సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వాహనాల తనిఖీ అధికారి



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అనివార్యమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026లో భాగంగా గురువారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు మరియు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు.అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

**– పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్ పై స్పెషల్ డ్రైవ్**

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికల్స్ యాక్ట్) ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు.




# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**భద్రాచలం ( టౌన్), ప్రభాతవార్త :**



నేషనల్ యూత్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ చైర్మన్ వి. శివ నాయక్ మాట్లాడుతూ... యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని, స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, లక్ష్యం నిర్దేశించుకొని చక్కగా చదువుకొని జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. వివిధ చట్టాల కోసం విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాధ్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. అడిషనల్ జ్యూడిషియల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి దుర్గా భవాని మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కలిగి చదువులో ముందంజ వేయాలని నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, న్యాయవాదులు పడిసిరి శ్రీనివాస్, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, టి. సంధ్యారాణి, సతీష్, భాషం శారద, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, లెక్చరర్లు రాగ సుమ, అధ్యాపక బృందం,డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ నుండి శ్రీకాంత్, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన పెన్షనర్లు

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**




ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పెన్షనర్స్ ఎన్నికలలో ఏకగ్రీవముగా ఎన్నికైన ఆల్ పెన్షనర్స్ నాయకులను పరిచయం చేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశం అనంతరం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు ఎన్నికల అధికారిగా పాల్గొని 2026 నుండి20 28 (3 సంవత్సరాలకు ) భద్రాచలం డివిజన్ కు నూతన కమిటీకి అధ్యక్షుడుగా బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కెసిఎల్ ప్రసాద్, గౌరవాధ్యక్షులుగా సిహెచ్ సుబ్బయ్య చౌదరి, కోశాధికారిగా డి. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, మురళీకృష్ణ, ఎం.హరినాథ్,డి.వెంకటేశ్వర్లు, పంపన సత్యనారాయణ, మల్యాల కిషన్ రావు, సహాయ కార్యదర్శులను కార్యవర్గ సభ్యులను తదితరులను ఎన్నుకున్నారు. ఈ కమిటీని ట్రెజరీ అధికారులకు, ఇతర శాఖల అధికారులకు, తదితర అధికారులకు కలిసి ఎన్నికైన నాయకులను పరిచయం చేసుకుంటూ అధికారులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి మరియు భద్రాచలంలోని డాక్టర్స్ కు తదితరులకు ఆల్ పెన్షనర్స్ డైరీని క్యాలెండర్ ను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుని కృషితో ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు అందజేత

**- డిఈఓ నాగలక్ష్మి చేతులమీదుగా కంప్యూటర్లు అందజేత**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని చొరవతో ఆ ఉపాధ్యాయుని మిత్రులందరి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు నాలుగు కంప్యూటర్లు ఒక లాప్టాప్ ను వితరణగా అందించారు భద్రాచలంలోని ఎమ్మార్సీ లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఇఓ బి నాగలక్ష్మి మ్మ చేతులమీదుగా దుమ్ముగూడెం మండలంలోని ఐదు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కంప్యూటర్ లాప్ టాప్ ను ఆమె చేతుల మీదుగా అందించారు దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ లోనున్న పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాల లో ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న మళ్ళా మోహన్ కుమార్ తన మిత్రులు అందించినఆర్థిక సహాయ సహకారాలతో సుమారు లక్ష రూపాయలు విలువచేసే నాలుగు కంప్యూటర్లను ఒక లాప్టాప్ ను అందజేశారు ఏజెన్సీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన పెంచేందుకు కంప్యూటర్ ఎంతో దోహత పడతాయని భావించిన వారు పాఠశాలకు కంప్యూటర్లు అందించేందుకు ముందుకు వచ్చారు ఈ సందర్భంగా డిఇఓ నాగలక్ష్మి మ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ వారి మిత్రులు ప్రభుత్వ పాఠశాలలకు అందించిన సహకారం మరువలేనిదని వారి బాటలోనే మరికొంతమంది దాతలు ఏజెన్సీలోని పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ తో పాటు వారి మిత్రులు లను ఆమె అభినందించారు ఈ సందర్భంగా పెదపాడు ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ లోని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు తనకు సహాయం చేయాలని అర్జించిన వెంటనే స్పందించిన మిత్రులు మూర్తి ఆరాధన చారిటబుల్ ట్రస్ట్, ఆర్ కె వి బ్రహ్మచారి వారి మిత్రులు ఆంధ్ర ప్రదేశ్, ఎం సాయి సన్వి హైదరాబాద్, జూబ్లీహిల్స్ లో ఉంటున్న ఏ నరేష్ కుమార్ మిత్రులు, లక్ష్మీ మ్మనగరం కు చెందిన కరేళ్ల వెంకటరత్నం కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కంప్యూటర్లను దుమ్ముగూడెం మండలంలోని ఎంపీపీ ఎస్ పెదపాడు కోన బోయినవారిగుంపు ములకపాడు సి ఎస్ ఐ తూరుబాక పాఠశాలలకు అందించారు అనంతరం డీఈవో నాగలక్ష్మి మ్మ ని ఉపాధ్యాయులందరూ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఈఓ రమాదేవి దుమ్ముగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం కోటేశ్వరి రాజా శ్రీనివాస్ పలువురు ఎంఆర్సీ లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కనగాలకు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నపరామర్శ



**పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త:**

తెలుగుదేశం రాష్ట్ర సీనియర్ నాయకులు కనగాల సాంబశివరావుని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. కనగాల సాంబశివరావుకి ఇటీవల గుండె శస్త్ర చికిత్స కావడంతో గంగదేవి పాడు గ్రామంలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నున్న నాగేశ్వరరావు అడిగి తెలుసుకుని ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరారు. నున్న వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, జిల్లాకమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల నాయకులు చిట్టి మోదుల కృష్ణయ్య, తడికమళ్ళ చిరంజీవి, గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

# కుటుంబం పెద్ద మరణిస్తే 20,000

**- జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకోగలరు: ఎంపీడీఓ**

**ఆళ్లపల్లి జనవరి 08 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం ద్వారా దారిద్ర రేఖకకు దిగువన ఉన్న కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక సహాయం కింద ఉపయోగపడుతుందని మండల కేంద్రంలో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా12042017 తర్వాత మరణించిన వ్యక్తుల కుటుంబాల బాధ్యత మహిళల కుటుంబానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా ఆ కుటుంబానికి 20వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని గురువారం ఎంపీడీఓ ధారావత్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మరణించిన కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్థిక భద్రత కింద ఉపయోగపడుతుందని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని దరఖాస్తు పారాలు జిరాక్స్ సెంటర్లో ఉంటాయని దరఖాస్తుతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, సంవత్సరం ఆదాయ పత్రం, ఆదాయపత్రంలో 60, వేలు మించకుండా ఉండకూడదని బ్యాంకు ఎకౌంటు, ఆధార్, రేషన్ కార్డు, జిరాక్సులతో జతపరచాలని ఇంతకుముందు ఆపద్బాంధవ పథకం ద్వారా ప్రయోజనం పొంది ఉంటే దీనికి అర్హులు కాదని వారన్నారు. సంబంధిత పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు.

# ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా...

**- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జనవరి 8 ప్రభాతవార్త:** ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా అని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎత్తుగడలు వేసినా నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ



కార్యాలయం శేషగిరి భవన్లో కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సమర భేరి సభ సిపిఐ కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని మాట్లాడారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని చెప్పారు. 60 డివిజన్లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, పొత్తులతో కలిసి వచ్చే వారిని స్వాగతిస్తామని, లేదంటే పంచాయితీ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరి పోరుకైనా సిద్ధమే అని చెప్పారు. సిపిఐది ఏముంది అంటూ కొందరు విమర్శలకు దిగుతున్నారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని చెప్పారు. ఎవరి సత్తా వారికి ఉంటుందని, మా సత్తా ఎంటో పంచాయితీ ఎన్నికల్లో చూపించామని చెప్పుకొచ్చారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో మేజర్ గ్రామ పంచాయితీ లను సిపిఐ కైవసం చేసుకుందని, అవాకులు చెవాకులు పేలే వారికి ఇది గుణపాఠం కాదా అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఆ నాటి నుండి నేటి వరకు కోట్లాది రూపాయ నిధుల తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతన్నామని అన్నారు. గత 20 సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కొందరు రాజకీయ నాయకులు అడ్డుకున్నారని, వారి స్వలాభం కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అభివృద్ధిని అడ్డుకున్నారని మండిపడ్డారు. కుప్పిగంతులు ఎంతో కాలం సాగవని, అన్ని రోజులూ ఒకేలా ఉండావని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి తొలినాళ్ల నుండి సిపిఐ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పదవులున్నా లేకున్నా కృషి చేశామని, ఇప్పుడు ఎంఎల్ఎ గా నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అరాచక పాలన సాగిన రోజుల నుండి ప్రజలకు విముక్తి కలిగిందని, ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారని, దౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలు లేని జనరంజక పాలన ప్రస్తుతం ఇక్కడ సాగుతోందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరుగా మారిన ఈ ప్రాంతంలో గందరగోళం సృష్టించాలని ఎవరి ప్రయత్నించినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ఎంతటి వారినైనా ఉపేక్షి ంచబోమని హెచ్చరించారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలని, అత్యధిక స్థానాలన కైవసం చేసుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఇందు కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు రచించి డివిజన్లలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, వి పూర్ణచంద్రరావు, సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, రాహుల్, ఫహీం, జిల్లా సమితి సభ్యులు, డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తీవ్రంగా ఉన్న ఇసుక కొరత...

**- నిలిచిపోయిన 20 కోట్ల. రూపాయల అభివృద్ధి పనులు...**

**- అత్యుత్సాహం చూపిస్తున్న పోలీసులు...**

సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గంలో ఇసుక కొరత తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వ అభివృద్ధి పనులు, వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఇసుక లభ్యం కాకపోవడంతో ప్రభుత్వానికి సంబంధించిన ఈజీఎస్ పనులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంబంధించిన పనులు, దాదాపు పది కోట్ల రూపాయల పనులు, ప్రభుత్వం పేదలకు మంజూరిచేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాల కోసం ఇసుక లేకపోవడంతో పనులు ఎక్కడకక్కడ నిలిచిపోయాయి. నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి తల్లాడ కల్లూరు పెనువెల్లి ఏంసూరు మండలాల్లో ఈజీఎస్ ఎస్టిఎఫ్ కింద మంజూరైన సిసి రోడ్లు సైడ్ డ్రమ్స్, దాదాపు పది కోట్ల రూపాయల పనులు, అలాగే నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయలు విలువైన ఇంద్రమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ గత నెల రోజుల నుంచి పనులు ఇసుక లేక ముందుకు సాగక పనులు కుంటూ పడ్డాయి. అదేవిధంగా వ్యక్తిగతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవి కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేకపోయేటప్పటికి లబ్ధిదారులు గత నెల రోజుల నుంచి ఇల్లు కట్టుకోలేకనానా అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో నాణ్యమైన ఇసుక లేకపోయేటప్పటికి పక్క రాష్ట్రమైన ఆంధ్రా నుంచి ఇసుకలోళ్లుతెప్పించుకుందామని ప్రయత్నం చేసుకున్న సరిహద్దుల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి లారీలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నారని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఈ ప్రాంతంలో ఇసుక కొరత తీవ్రంగా ఉందని ఏదో విధంగా పక్క ప్రాంతాల నుంచి నానా అవస్థలు పడి తెచ్చుకొని పనులు చేసుకుందామని కాంట్రాక్టర్లు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఎంతో శ్రమతో ఆశించి ఇసుక లోడ్ లు తెచ్చుకున్నప్పటికీ పోలీసులు సరిహద్దులు దాటి రానివ్వకుండా నిగాబెట్టి వాహనాలు స్వాధీనం చేసుకోని కేసులు నమోదు చేస్తున్నారని ఆ శాఖ తీరుపై ఆరోపణలు చేస్తున్నారు. పట్టుకున్న వాహనాలను సైతం వదిలిపెట్టమని రికమండేషన్ చేసిన పెద్ద మనుషులను సైతం సాక్షాదారులుగా పెట్టి కేసులు నమోదు చేయడం మరోవిచిత్రంగాచెప్పుకుంటున్నారు. ఇలాంటి విధానాలు గతంలో ఎప్పుడూ జరగలేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**- అనుమతులు లేకపోతే కేసులు నమోదు చేస్తాం: ఏసిపి...**



ఆంధ్ర నుంచి ఇసుక లారీలు తెప్పించుకుంటున్న వారిపై కేసులు నమోదు చేయటం విషయంగురించి కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ నుగురువారం ప్రభాతవార్త కలవుగా అనుమతులు లేకుండా రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నామని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే అనుమతులు లేకుండా వస్తున్న ఇసుక లారీలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సంక్రాంతి పండగ పర్వదినాలను పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందాలు ,పేకాట , జూదాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వసుంధర యాదవ్ హెచ్చరించారు. ఈ అసంఘిక కార్యకలాపాలపై పోలీసులు తోకట్టుదిట్టమైన నిఘ ఏర్పాట్లు చేయటం జరిగిందని ఆమె తెలిపారు. ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గం లో కలకలం సృష్టించిన సైబర్ నేరగాళ్ల విషయంపై విచారణ జరుగుతుందని త్వరలోనే విలేకరులకు పూర్తి సమాచారంవివరిస్తామని ఏసీపి వసుంధర యాదవ్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలి...

### - పాల్వంచలో పోస్టర్ ఆవిష్కరించిన ఉద్యమకారులు



పాల్వంచ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని ఉద్యమకారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పాల్వంచలోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులు మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుతో పాటు ఉద్యమకారుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, నెలకు రూ.30,000 గౌరవ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ పాలనలో ఉద్యమకారులపై అక్రమంగా నమోదు చేసిన కేసులు, యూఏపీఏ కేసులు సహా అన్నింటిని భేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్మృతివనం వంద ఎకరాల్లో ఏర్పాటు చేయాలని, సెక్రటేరియట్ ఎదుట ఉన్న అమరజ్యోతి మ్యూజియాన్ని అధికారికంగా ప్రారంభించి ప్రజలకు సందర్శనకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల కోసం స్మారక భవనాలు నిర్మించాలని, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు భీమా, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం, ఉచిత బస్సు పాసులు కల్పించాలని కోరారు. అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తూ 2 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, ఉద్యమ సమయంలో నష్టపోయిన వారికి 50 శాతం సబ్సిడీతో రూ.కోటి రుణాలు మంజూరు చేసి వ్యాపారాభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల చరిత్ర, విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కూడా కోరారు. మహాసభకు ముందు సూర్యాపేట నూతన బస్టాండ్ నుంచి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లెల రామనాథం, బరగడి దేవదానం, సయ్యద్ రషీద్, శివలెంక అశ్విని కుమార్, శ్రీపాద సత్యనారాయణ, నబీ సాహెబ్, ఎస్.డి.టి హుస్సేన్, శనగ రామచందర్ రావు, కుడికాల ఆంజనేయులు, శ్రీను, బుడగం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




## సూరారం కాంగ్రెస్ నేత హుస్సేన్ మృతి పట్ల సంతాపం

### - పాల్వంచలో పలు కుటుంబాలను సందర్శించిన కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:



పాల్వంచ మండలం సూరారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకటి హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సూరారం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఉన్న మృతదేహాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా కేటీపీఎస్ రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్ కల్లోజీ ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందగా, పాల్వంచ పట్టణ పరిధిలోని బ్రాహ్మణ బజార్‌లో ఉన్న ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన భౌతికకాయాన్ని కూడా కొత్వాల శ్రీనివాసరావు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్ రావు, కాల్వ ప్రకాష్ రావు, ఉండేటి శాంతివర్ధన్, అలెక్స్, భావ్ సింగ్, కూరాకుల వెంకన్న, బూర్గుల భాస్కర్, బండి నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి

### - పెండింగ్‌లో ఉన్న రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

### - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్



కొత్తగూడెం, జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, ట్రాన్స్కో-జెన్కో సంస్థల నుండి పెండింగ్‌లో ఉన్న రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి. రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సింగరేణి సంస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కేవలం బొగ్గు బకాయిలు రూ.20 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని మరియు విద్యుత్ బకాయిలు 30 వేల కోట్లు మొత్తం బకాయిలు ప్రస్తుతం రూ.50 వేల కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. సింగరేణిలో నిత్యావసర ఆర్థిక లావాదేవీలు నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా అనేక కీలక పనులను ప్రైవేటీకరణకు అప్పగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతం కంటే ఎక్కువ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ జెన్కో సంస్థకు సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొనుగోలు చేసిన బొగ్గుకు సంబంధించిన చెల్లింపులు చేయకపోవడం వల్లే ఈ ఘోర ఆర్థిక సంక్షోభం తలెత్తిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో బొగ్గు మరియు విద్యుత్ బకాయిలు కలిపి రూ.26 వేల కోట్ల బకాయిలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే అదనంగా రూ.24 వేల కోట్ల బకాయిలు పెంచి మొత్తం రూ.50 వేల కోట్లకు చేరేలా చేసి, సింగరేణి సంస్థను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఈ పరిస్థితిని కార్మికులు, అధికారులు అందరూ సమగ్రంగా గ్రహించి, రాష్ట్ర ప్రభుత్వంపై ఐక్య పోరాటం చేయకపోతే సింగరేణి సంస్థను రక్షించడం అత్యంత కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. ఇప్పటివరకు సింగరేణిలో పనిచేస్తున్న అధికారులకు పీఆర్‌పీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకపోవడమే కాకుండా, సింగరేణి ఆవిర్భవ దినోత్సవం ను కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటివరకు క్యాలెండర్లు కూడా పంపిణీ చేయకపోవడం చూస్తుంటే, సింగరేణి సంస్థను వెంటిలేటర్‌పై కొనసాగుతున్న పరిస్థితిలో ఉన్నట్టుగా కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన జయప్రదం చేయండి...**

ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి మాననీయులు జి. కిషన్ రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశం నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో, ఆ పర్యటనను సంఘం కార్యకర్తలందరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, మొగిలి పాక రవి, లీలా కృష్ణ, జి. వెంకటరెడ్డి, లట్టి జగన్మోహన్, టీవీ సూరి, టి. నరేంద్రబాబు, ఎం. శ్రీనివాస్, శైలేష్, మోహన్, ఉదయ్, ధారావత్ నాగేశ్వరరావు, కే. రాజేష్, భూపతి రాజు, వీర కుమార్, నరేష్, బాలకృష్ణ, సంగం చందర్, అలీ ప్రకాష్, ఎం. సుధాకర్, దొడ్డి నిర్మల, నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కామేష్ నియామకం



కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త: ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్ ను ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జే.శాంసన్ నియమించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ... న్యాయవాదుల హక్కులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాకుండా, న్యాయవాదులకు 365 రోజులు ఉచితంగా ఆన్లైన్ లో జూనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు శిక్షణ అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పి.ఏ నిలుస్తుందని, మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆదర్శంగా చేసుకొని సమానత్వం, సమన్యాయం, సామాజిక సాధికారత కోసం పాటు పడతామని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ను జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా పూలే అంబేద్కర్ గారి ఆలోచనా విధానం, వారి భావజాలం పట్ల అవగాహన కల్పిస్తామని, మరియు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియమితులైన యెర్రా కామేష్ ను న్యాయవాదులు జే.గోపికృష్ణ, భానుప్రియసాదిక్ పాషా, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్ కుమార్, సమంత్ తదితరులు అభినందించారు.

## బీజేపీ జనతా పార్టీ బూత్ నిర్మాణ అభియాన్ సమావేశం...




కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ బూత్ నిర్మాణ అభియాన్ జిల్లాస్థాయి కార్యాలయ సమావేశం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి లో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి బూత్ కమిటీ పునాది వంటిదని కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బూతులలో పటిష్టమైన 12 మందితో కూడిన బూత్ కమిటీ నిర్మాణం చేయాలి అని, బూతు కమిటీలు యొక్క విధివిధానాలు విధులు గురించి తెలియజేస్తూ, బూత్ కమిటీ సభ్యులు నిత్యం ప్రజలతో మమేకమై ఆ బూతులలో ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కోశాధికారి దేవకి వాసుదేవరావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో గెలిచి తీరుతుందని అందుకోసం బూతు స్థాయిలో పటిష్టమైన కమిటీ ఉండాలి కాబట్టి మండలాధ్యక్షులు బూతు కన్వీనర్లు కో కన్వీనర్లు ఇతర నాయకులు అందరూ కలిసి 12 మందితో కూడిన బూత్ కమిటీ వేసి ఆ బూత్ లు ఉన్న ఓటర్లను నిత్యము కలుస్తూ వారి సమస్యలను తెరుచుకుంటూ సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కన్వీనర్ గొడుగు శ్రీధర్, కో కన్వీనర్ భోగి కృష్ణ, ఖమ్మం పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షులు, బూతు నిర్మాణ అభియాన్ మండల స్థాయి కన్వీనర్లు కో కన్వీనర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

## - బోనకల్ విద్యుత్ శాఖ ఏడిఈ వైవి ఆనంద్ కుమార్



**బోనకల్, ప్రభాతవార్త :** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏడిఈ వై వి ఆనంద్ కుమార్, ఏఈ టి మనోహర్ అన్నారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల, రాయన్నపేట గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైవి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లో వోల్టేజ్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా పాటించవలసిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముష్టికుంట్ల, రాయన్నపేట గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను, తద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను సర్పంచులు విద్యుత్ అధికారి మనోహర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట కార్యక్రమం ద్వారా త్వరితగతిన పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ టీ మనోహర్ మాట్లాడుతూ మండల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు కానీ విద్యుత్ శాఖ వారి.టోల్ ఫ్రీ నెంబర్ 1912,.విద్యుత్ శాఖ వాట్సాప్ 7901628348, టీజీ ఎంపీడీసీఎల్ యాప్ కన్స్యూమర్ గ్రీవెన్స్ నెంబర్లకు తెలియజేయవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల సర్పంచ్ పి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ సీతయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్కే, సైదులు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ భాగం శేషగిరిరావు, లైన్మెన్ ఎండి జమీర్ పాషా, రాయన్నపేట సర్పంచ్ కె,రామకోటేశ్వర రావు,ఉపసర్పంచ్ వై.వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి జి. రాధమ్మ, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, లయన్స్పెక్టర్ రవి అసిస్టెంట్ లైన్మెన్ క్రాంతికుమార్, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జవ్వాజి

**మధిర జనవరి 8 ప్రభాతవార్త:**

రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారు దెందుకూరు కు చెందిన ఆగార్ల లక్ష్మి మ్మ కు 60 వేల విలువైన చెక్కు అందజేశారు. కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు .



# సీఎం కప్పుకు విద్యార్థులచే స్ట్రాచ్ ర్యాలీ..

**జనవరి 8 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండల పరిధిలోని ముఖ్యమంత్రి టోర్నమెంటుకు గురువారం విద్యార్థులచే స్ట్రాచ్ ర్యాలీ ఎర్రుపాలెం రింగ్ సెంటర్ లో నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి బి.సునీల్ రెడ్డి... క్రీడల కన్వీనర్ ఎంపీడీవో బి.సురేందర్ స్టార్చ్ తో ర్యాలీ ప్రారంభించారు. మొత్తం 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈనెల 17 తేదీ నుండి.. 31 గ్రామపంచాయతీలో కబడ్డీ, ఖో.. ఖో.. వాలీబాల్, స్పోర్ట్స్, గ్రామస్థాయిలో నిర్వహించును. జనవరి 28వ తారీఖున మండల స్థాయిలో పోటీలు



జరుగును. మండల స్థాయిలో గెలిచిన విజేతలు నియోజవర్గం స్థాయిలో ఆడి గెలిచిన వారు, జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. మొత్తం జూనియర్, సబ్ జూనియర్,,సీనియర్,విభాగాల్లో స్త్రీ..పురుషులకు పోటీలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. సురేందర్, మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్రావు, ఎస్సై రమేష్ కుమార్, జిల్లా అధికారులు గౌస్, ఆదర్శ్, ఒలంపిక్ సెక్రెటరీ , కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కటికల కిష్టాపర్ బాబు, సిహెచ్.సుధాకర్, ఎర్రిపాలెం మండలం ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, సత్యనారాయణ రెడ్డి, మారాబత్తుల నాగేశ్వరావు, గోపిరెడ్డి, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు మహాన్నదానం

**ఎర్రుపాలెం, జనవరి 8: ప్రభాతవార్త:**



.మండల కేంద్రం ఎర్రుపాలెం చుట్టుప్రక్కల గ్రామాలలో మాలాధారణ చేసిన అయ్యప్ప స్వాములకు గురువారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన రెడ్డి దంపతులు వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన రెడ్డి లక్ష్మీ మ్మ దంపతులు శివాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయ అర్చకులు అర్చకులు నూరి గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆలయ కమిటీ చైర్మన్ మగినం జయలక్ష్మి మ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,నాయకులు శీలం ప్రతాపరెడ్డి,అనుమోలు కృష్ణారావు,శీలం శ్రీనివాస రెడ్డి,తల్లపురెడ్డి నాగిరెడ్డి, పంబి సాంబశివరావు, శీలం వెంకటరామిరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి,రాజీవ్ గాంధీ, వెంకటరెడ్డి, జగన్ రెడ్డి, కంటు క్రిష్ణ, చిన్ని స్వామి, భక్తులు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం కోసం స్థలం పరిశీలన

## - వైరా ఆర్టీవో వరప్రసాద్

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆదేశాల మేరకు బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని గురువారం వైరా ఆర్టీవో వరప్రసాద్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, యు డి సి ఉపేందర్ ,ఆర్టీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# రావినూతల ఆళ్లపాడు రోడ్డు పనులు ప్రారంభం

## - హర్షం వ్యక్తం చేసిన ప్రజలు అన్నదాతలు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఆళ్లపాడు ఆళ్లపాడు నుండి రావినూతల గ్రామాల మధ్య రూ.8 కోట్లతో కొత్తగా నిర్మించనున్న రహదారి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగలు ఉన్నాయి.ఎన్నో ఏళ్ల రైతుల ఆకాంక్ష నెరవేరనుండడం తో రైతులు ఈ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిరకాల తమ కోరిక నెరవేర్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు ప్రజలు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి ప్రారంభ పనుల కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల నాయకులు ,రావినూతల సర్పంచ్ భద్రు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీను, ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు తోటకూర వెంకటేశ్వరరావు మలాది లింగయ్య పారా శ్రీనివాసరావు మరీదు వెంకటరావు, రావినూతల వార్డు సభ్యులు వై.హేమూన్, నాయకులు రూప్లా నాయక్, ఆవునూరి సత్యనారాయణ, శ్రీ పాటి నాగరాజు , ఇండ్ల నాని, ఆళ్ళపాడు రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

## - పోస్టర్ ఆవిష్కరించిన పీసీసీ సభ్యుడు పైడిపల్లి

**బోనకల్, ప్రభాతవార్త:**

ఈనెల 12ఏఐ సి సి సభ్యురాలు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా చిన్నారుల కొరకు ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రక్త దాన శిబిరం పోస్టర్ ను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ. తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుంది లేని యెడల వారి ప్రాణాలకు ప్రమాదం అన్నారు. ,ఎన్నో ఏండ్లు గా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ అనేక మంది చిన్నారులకు సహాయ పడుతున్న నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ పదం కన్వీనర్ పాసంగుల పాటి కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జన ప్రియ కుమార్, మధిర నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జంగం రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, ఆశ్రయ సేవా సొసైటీ అధ్యకుడు ఇరుగు నవీన్, ప్రధాన కార్యదర్శి తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంచలనమైన కథనాలతో “వార్త” సంచలనం...

**- ఇది మన పత్రి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సాబీర్ పాషా...**

**కొత్తగూడెం జనవరి 8 ప్రభాతవార్త:**




నిత్యం సంచలనమైన కథనాలను ప్రచురిస్తూ ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకొని వార్తాపత్రిక ఒక సంచలనం సృష్టిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. గురువారం శేషగిరిభవన్ (సిపిఐ కార్యాలయం)లో వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.




యాజమాన్యానికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసేలా కథనాలను ప్రచురించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, నాగేశ్వరరావు, శేఖర్, శివరాం, ప్రింట్ మీడియా, ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు ఇమంది ఉదయ్, రాజేందర్, భాస్కర్, కృష్ణం రాజు, దశరద్, రామారావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ నరేష్

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 8 ప్రభాతవార్త:**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిఐ

వార్తా దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మం సైబర్ క్రైమ్ సీఐ నరేష్ గురువారం ఆవిష్కరించారు. వార్త పత్రికలో వస్తున్నా కథనాలను ఆయన మెచ్చుకున్నారు. మంచి మంచి కథనాలతో ప్రజలకు మరింత దగ్గరవుతున్న పత్రికను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, శివరాం పాల్గొన్నారు.

## చింతలతండా, మాచినేనిపేట తండాల్లో.. “వార్త” క్యాలెండర్లను ఆవిష్కరించిన సర్పంచులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 8:** మండల పరిధిలోని చింతలతండా, మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీల్లో “ వార్త ” తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను చింతలతండా సర్పంచ్ ధర్మసోత్ పద్మ, మాజీ సర్పంచ్ భూక్య రాములు, మాచినేనిపేట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ లకావత్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. మారుమూల పల్లెల్లో ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా బాధ్యతలు నెరవేరుస్తున్న “వార్త“ తెలుగు జాతీయ దినపత్రిక మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. దశాబ్దాల కాలంగా “వార్త“ దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తూ సమాజాభివృద్ధిలో ప్రత్యేకత సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో




ఆయా గ్రామాలకు చెందిన యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వార్త కథనాలు భేష్

**- క్యాలెండర్ ఆవిష్కరించిన కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్

వార్తాపత్రికలో వచ్చే కథనాలు బాగుంటాయని, మంచి, మంచి కథనాలు ప్రచురిస్తున్న పత్రిక సేవలు బేస్ అని కొత్తగూడెం మాజి మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీత లక్షి ్మ అన్నారు. గురువారం రామవరంలోని తన నివాసంలో వార్తాపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, శివరాం పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 8 ప్రభాతవార్త:**

టెట్-2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో సెషన్-Iకు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్ - కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు




ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్షా నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# గిరిజన మేధస్సుకి అరుదైన గౌరవం - పీహెచ్‌డీ డాక్టరేట్

**పాల్వంచ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం కొత్త సూరారం గ్రామానికి చెందిన గుగులోత్ రాంజీ-కౌసల్య దంపతుల చిన్న కుమారుడు గుగులోత్ సుధాకర్ ప్రతిష్టాత్మక పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించి గ్రామానికి, గిరిజన సమాజానికి గర్వకారణంగా నిలిచారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లోని మల్వాంచల్ విశ్వవిద్యాలయం నుండి మెడికల్ బయోకెమిస్ట్రీ విభాగంలో ఆయన చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేశారు. “సర్క్యులేటింగ్ మైక్రో ఆర్ఎన్ఎ యాజ్ నోవెల్ బయోమార్కర్స్ ఆఫ్ మినరల్ బోన్ డిసార్డర్ అండ్ వాస్క్యులర్ కాల్సిఫికేషన్ ఇన్ పేషెంట్స్ విత్ క్రానిక్ కిడ్నీ డిసీజ్” అనే అత్యంత క్లిష్టమైన అంశంపై సుధాకర్ చేసిన పరిశోధన వైద్య రంగంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదేవిధంగా, పుదుచ్చేరి కేంద్రంగా ఉన్న జిప్మర్ విశ్వవిద్యాలయం నుండి మెడికల్ బయోకెమిస్ట్రీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ డిగ్రీని కూడా ఆయన పూర్తిచేశారు. ప్రస్తుతం సుధాకర్ ప్రభుత్వ వైద్య కళాశాల, పాల్వంచలో మెడికల్ బయోకెమిస్ట్రీ విభాగంలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన విద్యా ప్రగతికి అన్నయ్య గుగులోత్ రాందాస్ ప్రోత్సాహం, ఆశయాలే ప్రధాన కారణమని ఆయన న్యూస్ టుడే కు వెల్లడించారు. గుగులోత్ రాందాస్ ప్రస్తుతం పంచాయితీ



రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో అకౌంటెంట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సుధాకర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సూరారం గ్రామం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందిన తొలి వ్యక్తిగా సుధాకర్ నిలవడం విశేషంగా పేర్కొన్నారు.

# వార్త క్యాలండర్ ఆవిష్కరించిన డాక్టర్ శ్రీబాబు...

**కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:**

వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను డాక్టర్ శ్రీబాబు గురువారం ఆవిష్కరించారు. కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియా లోని ఈఎన్టీ ఆస్పత్రిలో క్యాలెండర్ ను ఆవిష్కరించి వార్తా యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్ పాల్గొన్నారు.




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ శ్రీబాబు

## జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ స్కావెంజర్ గొడవపై విచారణ

**టేకులపల్లి జనవరి 8 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం బొమ్మనపల్లి హైస్కూల్ లో గత కొన్ని రోజులుగా స్కావెంజర్ గొడవపై మండల ఎంఈఓ జగన్ మధ్యాహ్న భోజనం నిర్వహణపై స్కావెంజర్ పై విచారణ చేపట్టారు స్కూల్లో ఉపాధ్యాయులు వంట నిర్వాహకురాలు స్కావెంజర్ ను విచారించి వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని వంటశాల స్టోర్ రూమ్ తాళాలు హెడ్మాస్టర్ వద్దనే ఉంచాలని ప్రతిరోజు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా పర్యవేక్షి ంచాలి అని ఆదేశించారు

# ప్రియదర్శినిలో సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 8, ప్రభాతవార్త:**



ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినుల కోసం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులు కలిసి జరుపుకోవడం మన సంస్కృతి, విలువలు మరింత బలపడతాయని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే




కాకుండా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల డైరెక్టర్ కాటేపల్లి అప్పారావు, ప్రియదర్శిని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సాధినేని రంగారావు, కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం ఏ ఐ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి దాసరి రమేష్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి నున్నా అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పోతూల విజయలక్ష్మి ౹, ఐక్యూఏసి ఇంచార్జ్ నేలవల్లి జయమ్మ, బిసిఎ ఇంచార్జ్ గంగవరపు హరికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ గారే విల్సన్, కల్చరల్ ఇంచార్జ ఆర్ ఎన్ వి ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

## - మహిళా సదస్సులో వక్తల సూచనలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 8, ప్రభాతవార్త:**

స్వర్ణభారతి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో జరిగిన విద్యార్థినుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి యస్. పుణ్యవతి మాట్లాడుతూ గత తరంతో పోలిస్తే నేటి తరం మహిళలు పలు శాస్త్రీయ విజ్ఞాన, పారిశ్రామిక, క్రీడా పాలనా రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కీలక కార్యక్రమాలలో కూడా తమ సామర్థం, నాయకత్వం మరియు దేశ భక్తిని నిరూపించారని తెలిపారు. కావున అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సద్వినియోగించుకొంటూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా ఎదగటమే కాకుండా మహిళలపై జరిగే దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. స్త్రీ కొత్తగా బలమైన శక్తిగా మారాల్సిన అవసరం లేదని, స్త్రీ అంటేనే శక్తి అని, మారాల్సింది వారి ఆలోచనా విధానమని కళాశాల చైర్మన్



గుండాల కృష్ణ తెలిపారు. గత తరంలో కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో సైతం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారని, భవిష్యత్తు స్త్రీలదేనని, మహాళలు లేని రంగమే లేదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్, విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, విభాగ అధిపతులు స్ఫూర్తి, సుప్రియ మీనన్, పద్మావతి, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంగవల్లుల పోటీలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 8 ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పౌష్యలక్ష్మి ౹కి స్వాగతం పలుకుతూ గురువారం ఎస్.ఆర్.బి.జి.ఎన్ ఆర్ కళాశాల లో యు.జి,పి.జి విద్యార్థినులకు కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామీణసంస్కృతిని ప్రతిబింబిస్తూ రంగవల్లులను తీర్చిదిద్దారు. కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.సీహెచ్ శ్రీనివాస్, సాంస్కృతిక విభాగ కన్వీనర్ డా.బి.కవిత, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద ,కల్చరల్ కమిటీ సభ్యులు



,ఆర్.కోటమ్మ, డా.జె.అనురాధ, డా.ఉదయలక్ష్మి ౹,బి. సరిత, డా.ఎం.విజయలక్ష్మి ౹,డాఐ.కిరణ్ కుమార్, న్యాయ నిర్ణేతలుగా డా. ఎం.మాధవి, బిందుశ్రీ,డా.గౌసియా ,డా.ఇంద్రాణి వ్యవహరించారు. వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

# ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు

## - ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల కార్యదర్శి సురేంద్రమోహన్ ఆదేశం

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త జనవరి 08:**

ఖమ్మంలోని మిర్చి మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఆధునికరణ పనులను గురువారం రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సురేంద్రమోహన్ మాట్లాడుతూ మిర్చి మార్కెట్ ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెటింగ్ సీజన్లో మిర్చి తరలింపునకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన అదనపు మార్కెట్ షెడ్లు, ఇతర స్ట్రక్చర్లు నిర్మాణ పనులను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు మార్కెట్ యార్డ్ లోకి రాగానే మంచి అనుభూతి కలగాలని అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతులు కల్పన ఉండాలన్నారు. దేశీయ అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతిరోజు ధర ఎల్ఈడి స్క్రీన్ లలో ప్రదర్శించాలి అన్నారు. మార్కెట్లో రైతులు, కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లుకు లాభసాటిగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మిర్చి పంటకు గ్రేడుకు తగిన మంచి రేటు రావాలని ఆశించారు. రైతులు మార్కెట్లోకి ప్రవేశించగానే ఏ లాట్ కి వెళ్ళాలి, ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్ కి గురించి రైతుకి పూర్తి సమాచారం ఉండాలన్నారు. రైతులు దర్జాగా వచ్చే స్లాట్ బుకింగ్ చేసుకుని ధర కూడా పారదర్శకంగా పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో సిసి టీవీ కెమెరాను ఏర్పాటు చేసి రైతులు రాత్రి బస చేస్తే అందుకు తగ్గట్టుగా వసతులు కల్పన చేయాలన్నారు.



రైతులందరికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటీన్ సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జిల్లా ఏర్పాట్లు ఉండాలన్నారు. హార్టికల్చర్ అధికారులతో తక్కువ నిర్వహణ ఆకర్షణీయమైన నీడనిచ్చే చెట్లను పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని మిర్చి మార్కెట్ ఆధునికరణ కోసం ప్రభుత్వం 155 కోట్ల, 30 లక్షలు రూపాయల కేటాయించిందని ఆధునికరణ పనులను రెండు దశల్లో చేపట్టాలని నిర్ణయించామని మొదటి దశలో 144 కోట్ల 96 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని తెలియజేశారు. మిర్చి మార్కెట్ యాడ్ ఆధునికరణలో భాగంగా ఏడు షెడ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేసి, ఐదు షెడ్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద అవసరమైన టాయిలెట్స్, ఓవర్ హెడ్ ట్యాంకు, ఆర్ఓ ప్లాంట్, సంపు, పంపు రూము, ప్రహరీ గోడ, హైమాస్ లైటింగ్, అగ్నిప్రమాదాలు నివారణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ వేసే పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం ఇప్పటివరకు వీటికోసం 39 కోట్ల 41 లక్ష రూపాయలు ఖర్చు చేసిందని తెలియజేశారు. ఈ తనిఖీల సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీము, ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ప్రవీణ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# భార్య పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - విలేకరుల సమావేశంలో షేక్ కరీ మున్నీసా

**ఖమ్మం జనవరి 8, ప్రభాతవార్త :**




వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మొదటి భార్య పిల్లలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్డుపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం కు చెందిన షేక్ కరిమున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తనకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని, తనకు పెళ్లీడుకొచ్చిన కొడుకు కూతురు ఉన్నారని, తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరోచోట కాపురం పెట్టారని, తమను తమ పిల్లలను పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లుబుచ్చారు, తమకు పెళ్లయిన నాటి నుంచి శ్రీనివాస్ నగర్ లోనే ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నామని , తాము నివాసం ఉంటున్న గృహానికి కొంతమంది వ్యక్తులు వచ్చి బలవంతంగా తమ సామాన్లను రోడ్డుపై వేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన భర్తకు వారసత్వంగా చెందిన ఇంట్లో 30 ఏళ్లగా ఇదే ఇంట్లో నివాసం ఉంటున్నామని, తన భర్త వేరే మహిళతో కాపురం ఉంటున్న తరుణంలో తాము ఎక్కడ ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, తమ్ము నివాసం ఉంటున్న ఇంటిని తమ పిల్లలకు చెందకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని కన్నీటి పర్యాంతం అయ్యారు. నన్ను నా పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులను వేడుకున్నారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ

**ఖమ్మం అర్బన్, జనవరి 8(ప్రభాతవార్త):**




గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పాండురంగాపురం లోని జడ్పీ పి ఎస్ , ఎంపీపీఎస్, అంగన్వాడి కేంద్రం ఏదులాపురం పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు మొత్తం 1000 మంది పిల్లలకు బ్లాంకెట్స్, టెడ్డీబేర్స్ ఇతర బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీకి చెందిన జాన్ పాండురంగాపురం హెచ్ఎం పోరిక ప్రేమలత, స్టాఫు, పాండంగాపురం పిఎస్ హెచ్ఎం చందు, స్టాఫ్, ఏదులాపురం హెచ్ఎం అండ్ స్టాప్ పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన జాతీయ కబడ్డీ పోటీలు

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 08:**
పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో మోరిటేక్ ఫౌండేషన్,కంది ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జరుగుతున్న 69వ జాతీయ అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు రెండవ రోజు ఉత్కంఠభరితంగా కొనసాగాయి.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అభిమానులను అలరించాయి.ఆరంభం నుంచే ఉత్కంఠ భరితమైన పోరుతో పోటీలు కొనసాగాయి.రెండవ రోజు ఉదయం జరిగిన లీగ్ మ్యాచ్‌లలో పంజాబ్ జట్టు పై మధ్యప్రదేశ్ 4050 పాయింట్ల తో జట్టు విజయం సాధించింది, రెండో మ్యాచ్లో కే.వి ఎస్ పై విద్యా భారతి జట్టు 4055 పాయింట్ల తో విజయం సాధించింది, మూడో మ్యాచ్లో చండీగఢ్ పై ఒడిస్సా 4352 పాయింట్ల తో విజయం సాధించింది, నాల్గవ మ్యాచ్లో త్రిపుర పై అరుణాచల ప్రదేశ్ 43 70 పాయింట్ల తో విజయం సాధించింది, ఐదవ మ్యాచ్లో సి.ఐ.ఎస్.సి.ఈ. జట్టుపై పుదుచ్చేరి 4660 పాయింట్ల తో విజయం సాధించింది,ఆరవ మ్యాచ్లో తమిళనాడు జట్టుపై తెలంగాణ 4046 పాయింట్లతో విజయం సాధించింది,ఏడో మ్యాచ్లో ఢిల్లీపై కర్ణాటక 3540 పాయింట్ల తో విజయం సాధించింది,ఎనిమిదో మ్యాచ్లో హిమాచల్ ప్రదేశ్ పై మహారాష్ట్ర 4134 పాయింట్లతో విజయం సాధించింది. రెండవ సెషన్ మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లలో కే.వి.ఎస్ పై హర్యానా 2571 పాయింట్ల తో,రెండవ మ్యాచ్ లో ఎన్.వి.ఎస్. పై మధ్యప్రదేశ్ 3552 పాయింట్లతో,మూడవ మ్యాచ్ లో జార్ఖండ్ పై మణిపూర్ 3849 పాయింట్ల తో,నాల్గవ మ్యాచ్ లో పశ్చిమ బెంగాల్ పై సి.బి.ఎస్.ఈ 3539 పాయింట్లతో, అయిదవ మ్యాచ్ లో జమ్ము కశ్మీర్ పై గుజరాత్ 3832 పాయింట్లతో, ఆరవ మ్యాచ్ లో సి.బి.ఎస్.ఈ వెల్ఫేర్ పై కేరళ 3935 పాయింట్ల తో,ఏడవ మ్యాచ్ లో చత్తీస్ ఘడ్ పై ఉత్తరప్రదేశ్ 3234 పాయింట్లతో,ఎనిమిదవ





మ్యాచ్ లో అస్సాం పై విద్యా భారతి 3849 పాయింట్లతో విజయం సాదించాయి.కొన్ని జట్లు స్వల్ప తేడాతో విజయం సాధించగా,మరికొన్ని మ్యాచ్‌లు చివరి నిమిషాల వరకు ఉత్కంఠగా సాగాయి. ఆటగాళ్ల చురుకుదనం, వ్యూహాత్మక ఆటతీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.డూఆర్డై రైడ్లు,మ్యాచ్‌లకు హైలైట్‌గా నిలిచాయి.కబడ్డీ పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై జట్లకు ఉత్సాహభరితంగా మద్దతు తెలిపారు. క్రీడాకారులకు జిల్లా విద్యాశాఖ అధికారిని బి నాగలక్షి ౖ పరిచయం అయ్యి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా స్థానిక ప్రజాప్రతినిధులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.




## ఇద్దరు మిత్రులు ఆత్మీయ కలయిక

### - ప్రజాసేవలోని ఆ ఇద్దరు మిత్రులు

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 08:**



ఉస్మానియా యూనివర్సిటీలో మొదలైన స్నేహం, కాలంతో పాటు వృత్తులు మారినా,బాధ్యతలు పెరిగినా,ఆ ఇద్దరి మిత్రుల అనుబంధానికి మాత్రం ఎలాంటి దూరం పెరగాలేదు. వాళ్లెవ్వరో కాదు ఒకరు మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి కాగా మరొకరు పినపాక మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు. ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఇద్దరు స్నేహితులు కొన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ క్షణాలు ఏడూళ్ళ బయ్యారం లో జరుగుతున్న అండర్ 17 జాతీయస్థాయి కబడ్డీ పోటీల సందర్భంగా ఆ మిత్రులందరికీ కలుసుకున్నారు.చిరునవ్వుతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ,పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు.కాలం మారినా మన స్నేహం మారలేదు అని ఒకరు భావోద్వేగంగా అన్నారు. మరో స్నేహితుడు స్పందిస్తూ, మన ప్రయాణాలు వేరు అయినా గమ్యం మాత్రం ప్రజాసేవే అని చెప్పారు. ఉద్యోగ బాధ్యతల మధ్యనైనా స్నేహానికి సమయం కేటాయించాలన్న సందేశాన్ని ఈ కలయిక ఇచ్చింది. ఈ ఆత్మీయ భేటీ చూసిన వారు, "ఇలాంటి స్నేహాలు అరుదు,ఇవే జీవితానికి నిజమైన సంపద" అంటూ అభినందించారు. నిజమైన స్నేహం పదవులు,హోదాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఈ కలయిక అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డిఎస్పీ రవీందర్ రెడ్డి

**పినపాక,ప్రభాతవార్త,జనవరి 08:**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలు, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి,సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలన్నారు.భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు నేటి యువతకు ఎంతో మార్గదర్శకాలని పేర్కొన్నారు.నిషేధిత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో మంచి పౌరులుగా ఉండాలని, గ్రామాలలో ఏవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.గ్రామలలోని యువత పోలీసులతో కలిసి పనిచేస్తే మంచి సమాజాన్ని నిర్మించవచ్చు అని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్ లకు ఫోన్



కాల్ లకు స్పందించవద్దని తెలిపారు.ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు.సైబర్ నేరాలు అడ్వాన్స్ దశలోకి చేరాయని ఇప్పుడు తెలిసిన స్నేహితులు,బంధువుల పేరుతో ఫోన్ చేసి ఆపదలో ఉన్నాము అని డబ్బులు అడుగుతున్నారని అలాంటి ఫోన్ వస్తే వారితో మాట్లాడిన తర్వాత నిజమని తెలిస్తేనే స్పందించాలని సూచించారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ఆయన అభినందిస్తూ,ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్లకు నుంచి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి యువకులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులతో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ,ఎంపిడిఓ సంకీర్త్,సిఐ వెంకటేశ్వరరావు, ఎంపివో వెంకటేశ్వర రావు,స్థానిక సర్పంచ్ కొర్సా విజయలక్ష్మి, క్రికెట్ నిర్వాహకులు గంగిరెడ్డి సతీష్ రెడ్డి, గంగిరెడ్డి సంతోష్ రెడ్డి, గోపాల్ రెడ్డి,సంజీవ్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

### - సమస్యల పరిష్కారమునకు సమన్వయం అవసరం

### - సబ్ ఇంజనీర్ మణిదీప్

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 08:**
వెంకటాపురం గ్రామపంచాయతీ లో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ అధ్యక్షతన గ్రామ ప్రజలతో,రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని,స్థానికంగా ఉండే సమస్యల పరిష్కారం కొరకు తమ శాఖతో పాటు స్థానిక పంచాయతీ పాలకవర్గం,రైతులు,ప్రజల మధ్య పరస్పర అవగాహన సమన్వయం ఉన్నట్లయితే త్వరగా సమస్యలను పరిష్కరించుకోవచ్చని,ఈ పంచాయతీలో పి ఎం జూదా వర్క్ కింద నూతనంగా ఈ ప్రాంతంలో 126 కరెంటు పోల్స్ వేపించామన్నారు.ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ తమకు త్రీ ఫేజ్ లైన్ ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే త్రీ ఫేజ్ లైన్ ను ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని అధికారులు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మణిదీప్, ఫోర్ మెన్ శ్రీనివాస్, యల్ ఐ పెద్దిరాజు, లైన్ మెన్ లు శేఖర్, శ్రీను, సుబ్బారావు, పంచాయతీ ఉపసర్పంచ్ రసూల్ బీ, రైతులు హుస్సేన్, రాంబాబు, భద్రయ్య, శెట్టిపల్లి నాగేశ్వర రావు పాల్గొన్నారు.




## పాలకవర్గ తొలి సమావేశం

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 08:** మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ లో తొలి పాలకవర్గ సమావేశం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో ప్రజల యొక్క కనీస సౌకర్యాలైన వీధిలైట్లు,పైప్ లైన్ లు అంతర్గత రహదారులను చాలా వరకు ప్రజలకు సమస్య లేకుండా పరిష్కారం చేశామని,త్వరలోనే మిగిలిన సమస్యల పరిష్కారం కొరకు పాలకవర్గం తీర్మానం చేశామన్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడి నరేందర్,ఉపసర్పంచ్ రసూల్ బీ,వార్డు సభ్యులు తాటి శ్రీను,మడకం శరత్ తదితరులు పాల్గొన్నారు.



## మీరు ఊరెళితే మాకు సమాచారం ఇవ్వండి

### - చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు

### - అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 08:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లే మండల వాసులకు సీఐ అశోక్ రెడ్డి పలు సూచనలు చేశారు.పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటికి వెళ్లేవారు వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని, బ్యాంక్ లాకర్ లో పెట్టుకోవాలన్నారు.మీ ఇంట్లో మీ కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను




నివారించవచ్చని పేర్కొన్నారు.మీకు ఎవరిమీదైన అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా మీ స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సీఐ అశోక్ రెడ్డి కోరారు.సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

**- చైనా మాంజా నిషేధం**

చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.రోడ్లపై వాహనదారులకు చైనా మాంజా" తగిలి గొంతులు కోసుకుపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ దారాన్ని ఉపయోగించి పతంగులు ఎగరవేయాలని సూచించారు.

# అక్షరమే ఆయుధం.. "వార్త" సామాన్యుడి గొంతుక

**- న్యాయస్థానం సాక్షిగా "వార్త" క్యాలెండర్ ఆవిష్కరణ**

**- అవినీతిపై ఎక్కుపెట్టిన అస్త్రం కలం**

**- న్యాయవాదుల ప్రశంసలు**

ఇల్లందు, జనవరి 8 ప్రభాతవార్త:



"కత్తి కంటే కలం గొప్పది.. ఆ కలం నిజాన్ని రాసినప్పుడు సమాజం వెలుగు మార్గంలో పయనిస్తుంది" అనే సత్యాన్ని చాటుతూ, ప్రజాస్వామ్యంలో పత్రికలు నాలుగో స్తంభంగా నిలుస్తున్నాయని ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రథమ శ్రేణి న్యాయస్థాన ఆవరణలో "వార్త" క్యాలెండర్‌ను ప్రముఖ న్యాయవాదులు ఘనంగా ఆవిష్కరించారు.

**- అజ్ఞానపు చీకట్లను చీల్చే అక్షర జ్యోతి**

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వరావు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై అక్షరాన్ని అస్త్రంగా సంధించే సత్తా ఒక్క పత్రికలకే ఉందన్నారు. "జ్ఞానం అనేది ఒక నిధి అయితే.. వార్తా పత్రిక ఆ నిధికి వెళ్లే దారి వంటిది" అని ఆయన వ్యాఖ్యానించారు. న్యాయవాదులు చట్టం ద్వారా బాధితులకు అండగా నిలిస్తే, పత్రికలు తమ కలం ద్వారా సమాజంలోని కుళ్లును కడిగివేస్తూ అధికారులను, బాధ్యులను అప్రమత్తం చేస్తాయని కొనియాడారు.



**- వార్త విజ్ఞాన వేదిక:**

కేవలం సమాచారం అందించడమే కాకుండా, ప్రభుత్వ పథకాలు, చట్టాలపై సామాన్యులకు అవగాహన కల్పించడంలో పత్రికల పాత్ర వెలకట్టలేనిదని వక్తలు పేర్కొన్నారు. యువత పెడదోవ పట్టకుండా నిపుణుల సూచనలతో సరైన మార్గంలో నడిపించే శక్తి పత్రికలకు ఉందని, ప్రతి రోజూ వార్తాపత్రిక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. "అక్షరం నిరంతరం.. వార్త నిశితం." "న్యాయం చట్టం పరిధిలో ఉంటే.. ధర్మం కలం అంచున ఉంటుంది." "సమాజ దర్పణం పత్రికా స్వేచ్ఛ." సజీవం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, ప్రముఖ న్యాయవాదులు పి. గోపినాథ్, బి. దంతాల ఆనందరావు, వెంకటనరసయ్య, కార్తీక్, మల్లికార్జున రావు తదితరులు పాల్గొని "వార్త" పత్రిక సామాజిక శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని ఆకాంక్షించారు.



## వైద్య పోస్టులకు ఇంటర్వ్యూలు

ఇల్లందు అర్బన్, జనవరి 08, ప్రభాతవార్త:

సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులుమొత్తం 9 స్పెషలిస్ట్ విభాగాలలో 32 మంది వైద్య నిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలుసింగరేణి భవన్, జనవరి 08, 2026రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురు, శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ శగౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం జనరల్ సర్జన్ పోస్టులు, గైనకాలజిస్ట్ పోస్టులు, పిడియాట్రీషియన్ చెస్ట్ ఫిజీషియన్ పోస్టులు, ఈ ఎన్ టి సర్జన్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపారు. ఈ పోస్టులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్7, పాథాలజిస్ట్1, హెల్త్ ఆఫీసర్3, సైకియాట్రిస్ట్1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.



జి.ఎం పర్సనల్ ఈఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.



## సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది...

**- టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్**

కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షి ంచడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్ మంగీలాల్ కూసన వీరభద్రం ప్రభాకర్ రెడ్డి సదానందం 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగేల్లి సాంబయ్య మల్రాజు శ్రీనివాసరావు మేడిపల్లి సంపత్ బండి రమేష్ బడితల సమ్మయ్య నాగేల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాసరావు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, జనవరి 8, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిగర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు శుక్రవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో, మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం దగ్గరుండి పరిశీలించారు.

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

మున్సిపాలిటీలోని పలు వార్డులలో మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం కానున్న నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల శంకుస్థాపన ప్రాంతాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా శిలాఫలకాల ఏర్పాటును, పనుల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ ఏర్పాట్లను కూడా ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**- సర్పంచ్‌ల సన్మాన సభ**

నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యుల కోసం సింగరేణి గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సన్మాన కార్యక్రమంఖ వేదికను ఎమ్మెల్యే పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో ప్రతినిధులు, ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున, ఎవరికీ ఇబ్బంది కలగకుండా పార్కింగ్, కూర్చునే వసతులు మరియు స్టేజ్ ఏర్పాట్లపై నాయకులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి పర్యటన నేపథ్యంలో సింగరేణి గ్రౌండ్ ను పరిశీలించిన ఇల్లందు డిఎస్పి చంద్రబాను , ఎస్ హెచ్ ఓ తాటిపాముల. సురేష్ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటఇల్లందుమాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటివెంకటేశ్వరరావు, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, ఈసంనర్సింహారావు, మున్నా ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఎంఈఓ బోడేపూడి విశ్వనాథం మృతి

మధిర జనవరి 8 ప్రభాతవార్త :



మధిర మండల విశ్రాంత విద్యాశాఖ అధికారి బోడేపూడి విశ్వనాథం(78) గురువారం ఖమ్మంలో మృతి చెందారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయునిగా విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీయడంలో ఈయన నిర్వహించిన కృషిని సహచర మిత్రులు ఈ ప్రాంతానికి చెందిన పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. ఈయన మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాలు యుటిఎఫ్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, మధిర డివిజన్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువులకే గురువుగా వ్యవహరించారు. వారి జీవితం అందరికీ ఆదర్శనీయమని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జనవరి 8 (ప్రభాతవార్త):

మండలంలోని లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి శ్రీ, షాదీముబారక్ చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె



ఆదినారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి శ్రీ పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను జారె అందజేశారు. అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు, అనంతరం పట్వారిగూడెం ప్రధాన సెంటర్ నందు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెనుజులాపై అమెరికా చర్యలను ఖండిరచిన సిపిఎం

దమ్మపేట, జనవరి 8 (ప్రభాతవార్త):

వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని సిపిఎం దమ్మపేట మండల కమిటి తీవ్రంగా ఖండిరచింది. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలోని ఎన్టీఆర్ సెంటర్‌లో అమెరికా



అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దాహనం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వభౌమ దేశమైన వెనిజులా అధ్యక్షులు మధురోను ఆయన భార్య సిలియో ఫ్లోర్స్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి న్యూయార్క్ జైల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. వెనుజులా దేశంలో అపారమైన చమురు సంపదను సొంతం చేసుకోవటానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు ఆయన భార్యని బేషరతుగా అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మనారాయణ, శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య, కూచిపూడి రవి, ఎస్‌కె నభీ, గుండు రామ్మూర్తి. గ్రామ టిఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల కథలు మధురోహాలు పుస్తకావిష్కరణ

అశ్వారావుపేట రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త):

స్థానిక హైస్కూల్‌లో భానూదయసాహిత్యసంస్థ, మండలవిద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో వెలువరించిన పిల్లల కథలు మధురోహలు పుస్తకావిష్కరణ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ ప్రసాదరావు మాట్లాడుతూ పిల్లల



కథలతో పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని, రచయిత ప్రభాకరాచార్యులు బాలసాహిత్యాన్ని పెంపొందించుటకు నిరంతర కృషి చేస్తున్నారని నైతిక విలువలు కలిగిన కథల్ని అల్లడంలో పిల్లలు తమ్మదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ పిల్లల్ని ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారని మంచి రచయితల్ని తయారు చేయుటకు భాషా వారధిగా నిలుస్తుందని మధురోహలు కథల పుస్తకంలో విద్యార్థులు స్పూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు. పుస్తక సంపాదకులు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ నేడు దిగజారుతున్న విలువల నుండి పిల్లల్ని రక్షి ంచాల్సిన అవసరం ఎన్నైతేనా ఉందని దానికి బాలసాహిత్యం ఎంతగానో సహకరిస్తుందని అందుకే పిల్లల్ని రచనల వైపుకి మరలుస్తు న్నామని ఈ పుస్తకం తేవడంలో పిల్లలకి చక్కని మార్గదర్శకత్వాన్ని అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానూదయ సంస్థ కార్యదర్శి పాశం రామారావు, వాసవీక్లబ్ జిల్లా కార్య దర్శి శీమకుర్తి సుబ్బారావు, ట్రస్మా రాష్ట్ర బాధ్యులు లయన్ కొఠారు చలప తిరావు, కాప్లెక్సు ప్రధానోపాధ్యాయులు షాహీనా బేగం ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## సిఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట అర్బన్, జనవరి 8 (ప్రభాతవార్త):

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం అశ్వారావుపేటలో పర్యటించి సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యుత్ ప్రమాదంలో మరణించిన అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారురావు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. అనంతరం దమ్మపేట మండలం అకినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం మెరుగైన సేవలు ప్రభుత్వ రాయితీలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు, వీరభద్రరావు, విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వాసవిక్లబ్ దేవాలంలో మహిళలకు ముగ్గుల పోటీలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త):

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన 30 మంది మహిళలు పాల్గొని పలు ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. కాగా పోటీల్లో ప్రథమ బహుమతిని డి వెంకటలక్ష్మి శ్రీ, ద్వితియ బహుమతిని వరలక్ష్మి శ్రీ, తృతీయ బహుమతిని కె పుష్ప అందుకోగా పలువురికి కన్సులేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అద్యక్షులు కంచర్ల రామారావు, వాసవిక్లబ్ బాధ్యులు సమయమంతుల మోహన గంగాధర్‌రావు, జల్లిపల్లి దేవరాజ్, ఉప్పల పవన్ కుమార్, కుమార్ రాజా, ఆర్యవైశ్య జిల్లా మాజీ అద్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, ముత్తా సుమాకర్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.









## అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ

### విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి రామనాథం వెల్లడి

అశ్వారావుపేట రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త):

తెలంగాణలో అధికారం దిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తుందని దీనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుగుదేశం ఖమ్మం పార్లమెంటరీ నేత వాసిరెడ్డి రామనాథం



తెలిపారు. గురువారం అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన కూటమి మాదిరిగానే తెలంగాణలో ఇకనుండి జరగబోయే ప్రతి ఎన్నికలలో కూడా కూటమి పోటీ చేస్తుందని, రాబోయే మున్సిపల్, మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఐక్య కూటమి ఆధ్వర్యంలో అభ్యర్థులు బరిలో ఉంటారని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలో మరింత బలంతో పోటీలో దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, అశ్వారావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ కట్రం స్వామి దొర, మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, ఉప్పల బ్రహ్మేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో మంత్రులు తుమ్మల, ఉత్తమ్ కుమార్‌లు పర్యటన

అశ్వారావుపేట రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త):



నేడు అనగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా ఉదయం 11గంటలకు హెలికాప్టర్‌లో ఇరువురు మంత్రులు పేటకు చేరుకొని రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం దమ్మపేట మండలంలో పర్యటించనున్నారు.

## సీవోఈ విద్యార్థులకు లాప్ ట్యాప్ లు అందజేత

దమ్మపేట రూరల్ జనవరి 8 ప్రభాతవార్త :

గత విద్యా సంవత్సరం దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్ (సి ఓ ఈ)అడ్వాన్స్డ్ పరీక్షల్లో విజయం సాధించి ఐఐటి, ఎన్ఐటీలలో సీట్లు సాధించిన నాలుగురు విద్యార్థులకు భద్రాచలం ఐటీసీ వారి ఆధ్వర్యంలో ఐటిడిఏ పిఓ రాహుల్ ల్యాప్ టాప్ లను బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కళాశాలకు మంచి పేరు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేట్ ఆఫీసర్ ,కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## బీసీ బాలురు వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసిల్దార్ సురేష్ బాబు

*వైరా టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న బీసీ బాలురి వసతి గృహం నందు వైరా తాసిల్దార్ సురేష్ బాబు గురువారం సందర్శించి



విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ బాబు విద్యార్థులను ప్రతిరోజు భోజనం ఏ విధంగా ఉంటుంది రుచికరంగా ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తోపాటు కొద్దిసేపు ముచ్చటించారు, అనంతరం తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను పరిశీలించడం జరిగిందని. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు, వసతి గృహం వార్డెన్ కరుణాకర్, జాని తదితరులు పాల్గొన్నారు.

## వైరా పశుసంవర్ధక శాఖ (1962 )అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ.

*వైరా టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)*

వైరాలోని పశుసంవర్ధక శాఖ అంబులెన్సు ను ప్రాజెక్ట్ హెడ్ డాక్టర్. భగీష్ మిశ్రా తనిఖీ నిర్వహించడం జరిగింది. గత మూడు నెలల నుండి వైరా, తల్లాడ, ఏన్కూర్, కొణిజర్ల మండలాల్లో పశువులు, గొర్రెలు, మరియు



మేకల కు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకోని, రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రతినెలా 300 వరకు కేసులు చేస్తూ, మూడు నెలల్లో సుమారుగా 1000కి పైగా పశువుల కు వైద్యం అందించడం చూసి సిబ్బంది ని, మరియు జిల్లా అధికారులను అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్. నసీరుద్దీన్, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివు దుర్గాప్రసాద్, 1962 డాక్టర్. సౌమ్య, మరియు సిబ్బంది మురళి, సతీష్, సలీం పాల్గొన్నారు.

## రగ్గుల పంపిణి అభినందనీయం

*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిట్టపల్లి అంబేద్కర్‌నగర్ కాలనీలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు, ఉప సర్పంచ్ అంబటిపూడి శ్రీను ఆధ్వర్యంలో గురువారం 75 రగ్గులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్దులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నందుకు ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్‌కు, దాతలకు వరకా రామారావులకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రామారావుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండా దర్గయ్య, బూరుగు చార్లెస్, అంబటిపూడి కిషోర్, కొండా గోపినాథ్, అభిరామ్, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబూరావు, జల్ది రామకృష్ణ, వేము దినకర్, మర్రెల వెంకటేశ్వరరావు, ముజీమ్ పాల్గొన్నారు.



## పలువురు నివాళులు...

*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల రామకోటమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. గురువారం ఆమె దశదిన కర్మ కావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం నాయకులు నివాళులర్పించి, సీతారామిరెడ్డిని పరామర్శించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు యూనిఫాం పంపిణి

### లబ్ధిదారులు ఐసిడిఎస్ సేవలను వినియోగించుకోవాలి

### సూపర్వైజర్ లక్ష్మీ పిలుపు

*కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం టేకుల తండా అంగ న్వాడీ కేంద్రాలలో పిల్లలకు ప్రభుత్వం ఉ చితంగా సరఫరా చేసిన యూనిఫామ్ ను గురువారం పంపిణీ చేశారు. సర్పంచ్ జర పలా రెడ్డి నాయక్, ఉపాధ్యాయులు సపా వట్ కిషన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. లక్షి ్మ యూనిఫామ్ ను పిల్లలకు



పంపిణీ చేశారు. వచ్చే సంవత్సరం నుండి అంగన్ వాడి సెంటర్లలో పిల్లల సంఖ్య పెరగాలని, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అంగ న్వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యా లను వినియోగించుకోవాలని ఈ సంద ర్భంగా వారు కోరారు. అంగన్వాడీ టీచర్లు భారతి, కౌసల్య, దేవి లు అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాలను మంజూరు చేయించాలని సర్పంచ్ కి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా పింజరమడు గు పంచాయతీ పరిధిలోని సూర్య తండా అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ గుగులో తు భాష, సూపర్వైజర్ లక్షి ్మ, అంగన్వాడీ టీచర్లు పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది.

## హర్షం వ్యక్తం చేసిన సంఘ శ్రేణులు, ఉపాధ్యాయులు అభినందించిన మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు,వెంకన్న

*కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:*

పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కామేపల్లి మండలం నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తు న్న ఉపాధ్యాయుడు నునావత్ వెంకగ్నురువారం ఎన్నికయ్యారు. వెంకన్న ఎన్నిక పట్ల జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీని వాసరావు, మండల అధ్యక్షకార్యదర్శులు పి. రాములు, టీ. వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. గత 24 సంవత్సరాల నుండి పి ఆర్ టి యు సంఘంలో చురుకైన కార్యక ర్తగా అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి కానుకగా కనీసం 3 డి ఏ లను ప్రకటించా లని, అదే విధంగా గత రెండు సంవత్సరా లుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల



వివిధ రకాల జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉపాధ్యా యుల బిల్లులు వెంటనే విడుదల చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ఎల్. బాలాజీ, హరిప్రసాద్, వెంకట్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధా కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పవన్, రాంబాబు, మునియా, జయభ, డి మాలిక, డి. ఇందిరా, సునీత, గంగ, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో యూరియా కొరతలేదు..

### రైతులు అధైర్యపడొద్దు..

### కలెక్టర్‌గ్రామ పంచాయతీల వారీగా యూరియా పంపిణీ..

### హర్షం చేస్తున్న రైతులు

*కొణిజర్ల జనవరి 08 ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు, రైతులెవరూ అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గల సొసైటీ కేంద్రంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పంపిణీ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు



చేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాతో పాటుకొణిజర్ల మండలంలో యాసంగి పంటకు కావలసిన యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ యూరియా లేదనే అపోహలకు లోను కావద్దని, రైతులు ఇబ్బందులు పడకూడదనే మండలంలో 4 సొసైటీల ద్వారా ఐతే దూరగ్రామాల రైతులకు ఇబ్బందవుతుందనే విషయాన్ని గమనించి అదనంగా సెంటర్లు పెంచి మొత్తం 16 యూరియా సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి రైతు మీరు వేసిన పంటకు ఎంత యూరియా అవసరం పడుతుందో అంత యూరియా ఇస్తామని అన్నారు, తరువాత యూరియా కోసం రైతులు ఎక్కడా వరుసలలో ఉండవద్దు మండలంలోని గ్రామ జిపిఓలు, పంచాయతీ సెక్రెటరీ లను కూడా యూరియా కోపిన్స్ ఇచ్చే కమిటీలో వేసి ప్రతి గ్రామ పంచాయతీ ఆఫీస్కి వెళ్లి రైతులు వచ్చే లోపే ఉదయం 6 గంటలకే ప్రారంభించాలి అని ఆదేశించటం జరిగింది. కలెక్టర్, జిల్లా వ్యవసాయంఅధికారిఆదేశాల ప్రకారం ప్రతి రోజు గ్రామ పంచాయతీల వారీగా ఇప్పటికి రెండు సార్లు యూరియా కోపెన్లు ఇవ్వటం జరిగిందని, గ్రామ కోపిన్స్ టీమ్లో ఏఈవో, జీపీవో, సెక్రటరీ, పోలీస్ డిపార్ట్మెంట్ సహకారంతో ప్రతి రోజు యూరియా కోపిన్స్ విజయవంతంగా జరుగుతుందని, రైతులు సమయమనముతో సహకరించి ముందుకు పోవాలని కోరినారు. రైతులు హర్షం... గ్రామపంచాయతీలో యూరియా పంపిణీ చేయడం ద్వారా మండల రైతులు ఆడవారు, పెద్దవారు ఇబ్బంది పడకుండా ఉందని, మండల రైతులు హర్షం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిడిఓ, తహశీల్దార్‌ను సన్మానించిన తల్లాడ సర్పంచ్

*తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త*

తల్లాడ సర్పంచ్‌గా పెరిక నాగేశ్వరరావు గురువారం తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబులను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్వీట్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఎండి. బాబు, సర్పంచ్ తనయుడు మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గోడ పత్రికను ఆవిష్కరించిన ఎస్టీఓ..

**సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త:**

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గోడ పత్రికను గురువారం సత్తుపల్లి సబ్ ట్రెజరీ అధికారి సునీల్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన సంఘ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన సమాచారాన్ని పాకెట్ సైజ్ డైరీలో పొందు పరచడం పట్ల అభినందనలు తెలిపారు. తమ కార్యాలయం నుండి అవసరమైన సేవలను నిరంతరం విశ్రాంత ఉద్యోగులకుఅందచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి



వెంకటరత్నం, సాంబశివరెడ్డి, గుండా కృష్ణయ్య, కన్నెకంటి శ్రీనివాసరావు, బద్రుద్దీన్, డి.కృష్ణయ్య,మధుసూదన రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



# బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీను మృతి...

## - నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం రామనగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రామనగరంలోని యాగంటి శ్రీను నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి నారు. యాగంటి



శ్రీను అకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహకారం అందిస్తామనే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ చైర్మన్‌లు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వనమా వాసు, మాజీ జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సుంకర వాసు, యాస రాంబాబు, మాధురి మధు, అయూబ్ పాషా, అజర్, మొత్తపోటుల్లా నాగేశ్వరరావు, కామా శాంసన్, మొత్తపోటుల్లా వెంకటేశ్వరరావు, సాలి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# విని యోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం...

## - సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి

**సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త:**



విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష యమని సిజిఆర్ఎఫ్1 చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. సత్తుపల్లి మండలం గంగారం సబ్ స్టేషన్ ప్రాంగణంలోవిద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గురువారం డి ఈ ఈ రాములు పర్యవేక్షణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి హాజరై మాట్లాడుతూ సత్తుపల్లి ,వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు. కేబుల్ డ్యామేజులు, కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు, కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్లు గురించి, అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రాబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని వేణుగోపాల చారి అన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తా మనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ ,అంకారావు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి జనవరి8 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3,15 వ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటించి పలు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా 3 వ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన ఐనంపూడి అక్కమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా 15 వార్డ్ అంబేద్కర్ నగర్ కు చెందిన వరుకూటి దమయంతి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, చంద్ పాషా, అయూబ్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మేకల నరసింహారావు, మాధురి మధు, అక్షి ంతల చంటి, పుచ్చవెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీను, చల్లపల్లి సాంబ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో విలీనమైన కొమ్మేపల్లి..

## - ముస్సిపాలిటీ ఓటర్ల సంఖ్య 28,842 ఓట్లు...

**సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపాలిటీలోని అయ్యగారి పేట ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత మూడు ఏళ్లుగా నివాసం ఉంటున్న కొమ్మేపల్లి వాసుల కోరిక మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



డాక్టర్ మట్టా దయానంద్ ల కృషి ఫలితంగా కొమ్మేపల్లికి చెందిన 428 మంది ఓటర్లను సత్తుపల్లి మున్సిపాలిటీ లోకి విలీనం చేస్తూ ప్రభుత్వం గురువారంఆదేశాలు జారీ చేసింది. మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీలో నివాసముంటున్న కొమ్మేపల్లి గ్రామాన్నిసింగరేణి జె.వి.ఆర్.ఓ.సి లో అంతర్భాగం అవటంతో సింగరేణి సంస్థ పునరావాస పథకం కింద సత్తుపల్లి మున్సిపాలిటీలోని తామరచెరువు సమీపంలో నివాసాలు ఏర్పాటు చేసింది. సింగరేణి సంస్థ నిర్మించిన పునరావాస పథకం కింద గత ఆరు సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో ఉన్నప్పటికీ కిష్టారం గ్రామపంచాయతీ బూతు కింద గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు, ఎన్నికల్లో ఈ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న కొమ్మ పెల్లి ఓటర్లు ఓట్లు వేసుకుంటా వస్తున్నారు. నెలరోజుల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వీరికి ఎక్కడ ఓటు హక్కు కల్పించకపోయేటప్పటికి చేసేదిలేక తమని సత్తుపల్లి మున్సిపాలిటీలో కలపాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లకు మొరపెట్టుకోవటం జరిగింది. కొమ్మేపల్లి వాసుల బాధల లను ఎట్టకేలకు ఎమ్మెల్యే దంపతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గురువారం మున్సిపాలిటీలో కలిపి వారి కోరిక నెరవేర్చారు. ఈ విషయమై సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె నరసింహను ప్రభాతవార్త అడగ్గా కొమ్మేపల్లికి చెందిన 428 మంది ఓటర్లను మున్సిపాలిటీలోని 13వ వార్డులో కలిపినట్లు ఆయన తెలిపారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ 100 వసంతాల సభను జయప్రదం చేయండి...

## - సత్తుపల్లిలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన సిపిఐ..

**సత్తుపల్లి జనవరి 8 ప్రభాతవార్త:**

సిపిఐ 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈనెల 18 వ తారీఖున ఖమ్మంలో జరుగుతున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సత్తుపల్లిలోనేవెంగళరావునగర్ లో ప్రారంభమైన ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ గవర్నమెంట్ హాస్పిటల్ బస్టాండ్ సెంటర్ నుండి కలుపు తూ హోటల్మీదుగా పాత బస్టాండ్ కాకర్లపల్లి రోడ్డు సిద్దారం రోడ్డు నుండి కృష్ణ టాకీస్ వరకు కొనసాగి అక్కడనుండి సిద్దారం రోడ్డు వెంకటేశ్వర్ టాకీస్ రోడ్డు బాలాజీటాకీస్ రోడ్డు మీదుగా వేంసూర్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గర ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సిపిఐ ప్రజా సంఘాల శ్రేణులువిస్తృతంగా పనిచేస్తున్నాయని త్యాగాల పోరాటాల చరిత్ర గలిగిన కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటితరానికితెలియజేసేందుకు ఈ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ నాయకత్వం అంతా రావడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు



దండు తెలిపారు .అదే విధంగా 45 దేశాల ప్రతినిధులు సౌహార్ ద ఉపన్యాసం చేస్తారని వారితోపాటు వివిధ రంగాల ప్రముఖులు 5 లక్షల మందితో ఈ బహిరంగ సభ జరుగుతుందని ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు .ఈ ర్యాలీలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ సింగరేణి కాలరీస్ వర్కర్ సీనియర్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ,బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య, ఎస్ సుధాకర్, కాగితం వెంకటేశ్వర్లు, బద్రు వెంకటేశ్వర్లు ,సత్యనారాయణ, టౌన్ కమిటీ సభ్యులు రామారావు ,రాజశేఖర, ఫుట్పాత్ వ్యాపారుల సంఘం నాయకులు కృష్ణ ,శ్రీను ,కృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు చెరుకు కేశవరావు, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిండి అయిపోతున్న దొడ్డు బియ్యం

## - సివిల్ సప్లై గోదాం, గ్రామాల్లో డీలర్ దుకాణాల్లో ప్రభుత్వానికి నష్టం

**కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని 31 రేషన్ దుకాణాలలో ఐదు నుంచి పది బస్తాల వరకు కొన్ని నెలలుగా లావు బియ్యం పందికొక్కులకు ఎలుకలకు ఆహారంగా మారి ముక్కిపోయి పిండిగా మారుతున్నాయి. దీనివలన



ప్రభుత్వానికి వేటికీ ఉపయోగించుకోలేకపోవటం వలన ప్రభుత్వానికి నష్టం వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు దీంతోపాటు సివిల్ సప్లై గోడౌన్ లో కూడా సుమారుగా 500 క్వింటాలపైగా పాడైపోతున్నట్లు సమాచారం. ఈ విషయమై సివిల్ సప్లై అధికారులను వివరణ కోరగా అట్టి సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరిగిందని తెలిపారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం, జనవరి 8 ప్రభాతవార్త:**

టెట్-2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో సెషన్-Iకు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్-IIకు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్షా నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ కేసు వివరాలకు వెళ్తే నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో చైల్డ్ సెక్సువల్ ఎక్స్ప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్ కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా నిరంజన్ కుమార్, 40 సం,రాల వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలి



ంచినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ గురించి సెర్చ్ చేసిన గాని , చూసినా గాని, షేర్ చేసిన గాని, చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలి పారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ .నరేష్, ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయకుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 8, ప్రభాతవార్త:**



స్థానిక న్యూ ఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినుల కో సం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భూమేశ్వర్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులు కలిసి జరుపుకోవడం మన సంస్కృతి, విలువలు మరింత బలపడతాయని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ కోటేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోకల గూడెంలో గుప్పు మంటున్న గుడుంబా

**గ్రామ నడి బొడ్డులో గుడుంబా తయారీ కేంద్రం**

**మియా..... మియాలు..... మింగుతు**

**గమ్మున ఉంటున్న సంబంధిత అధికారులు**

**గ్రామస్తులు సమాచారం ఇస్తే...అలా పట్టుకోవడం.... ఇలా వదిలేయడం**

**అధికారులు ముడుపులు తీసుకుని ముఖం సాటేస్తున్నారు అంటూ గ్రామస్తుల ఆరోపణ**

**మండలంలో గుడుంబా నీ అరికట్టడంలో అధికారులు విఫలం**

**చంద్రుగొండ, ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో మళ్లీ గుడుంబా తయారు కేంద్రాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి నిన్న మొన్నటి వరకు తుంగారం గ్రామపంచాయతీ సుంకర బంజ టేకుల బంజర తిప్పనపల్లి గ్రామాలలో గుడుంబా తయారీ కేంద్రాలు వెలవగా ప్రస్తుతం అది మండలంలో గిరిజన ప్రాంతమైన పోకల గూడెం గ్రామనికిచేరుకుని ఏకంగా గ్రామ మధ్యలో. నే ..... మళ్లీ సాక్షాత్తు గ్రామ సర్పంచ్ ఇంటి ఎదురు వీధుల్లోనే ఏకంగా ఇంట్లోనే బట్టీలు పెట్టి నాటు సారా తయారుచేసి విక్రయాలు చేస్తున్నారు అని సమాచారం గతంలో లాగానే ప్యాకెట్లలో పార్సిల్ చేసి ఒక్కో ప్యాకెట్ 50 నుండి 60 రూపాయలు వరకు అమ్ముతూ రోజుకి 50 ప్యాకెట్ల కు పైగా మందు బాబులకు అమ్ముతూ రోజుకి సుమారు మూడువేల నుండి నాలుగు వేల వరకు లాభం పొందుతున్నట్లు గ్రామంలో బహిరంగంగానే




పలువురు ఆరోపిస్తున్నారు ఎప్పుడో. మరిచి పోయిన నాటు సారా మళ్లీ గ్రామాల్లో బట్టీలు ఏర్పాటు చేసి తయారు కేంద్రాలుగా మారడంతో నాటు సారా వైపు మందుబాబులు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం దీంతో గుడుంబా కాస్తున్న వారు పంటలకు వాడుతున్న యూరియా లాంటి మందుల తో నాటు సారా తయారు చేసి మందు బాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు

పోకలగూడం గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంట్లోనే బట్టి పెట్టి నాటు సారా తయారీ కేంద్రంగా మార్చడంతో కొన్ని నెలల క్రితం. ఆ గ్రామ పెద్దలు కొందరు పదుల సంఖ్యలో నేరుగా వెళ్లి గుడుంబా తయారు చేయడం వల్ల గ్రామానికి చెడ్డ పేరు వస్తుంది అంటూ వెంటనే నిలిపివేయాలని హెచ్చరిస్తున్న ఆమెలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు సంబంధిత అధికారుల అండదండలు మెండుగా ఉండటంతో గ్రామస్తులు ...సంబంధిత అధి,కారులకు సమాచారం ఇచ్చి అలా వస్తారు ఆమెను పట్టుకోవడం ఆమెపై పిటి. కేస్ నమోదు చేయడం బైండవర్ చేసి తర్వాత మామూలు తీసుకొని మళ్లీ ఆమెని వదిలేయడం శర మామూలు కావడంతో ఏకంగా గ్రామస్తులను ఎదిరించి స్థాయికి ఎదిగి రాత్రి పగలు అని తేడా లేకుండా యదేచ్ఛగా నాటు సారా తయారు చేసి అమ్మడంతో నెలకి 50 నుండి 60 వేల రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఘటన పై. గ్రామంలో.... ప్రభాతవార్త ఆరా తీయగాగ్రామంలో యదేచ్ఛగానే గుడుంబా తయారు చేస్తున్నారని గ్రామస్తులు పలువురు బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు గ్రామస్తులు కొందరు అయితే చెప్పడానికి ఏముంది గ్రామంలో ఎక్కడో మారుమూల లో కాస్తున్నారు అనుకుంటే పర్వాలేదు సర్పంచ్ ఇంటి ఎదురు సందులోనే గుడుంబా తయారీ చేసి నాటు సారా అమ్మకాలు జరుగుతున్నాయంటూ పలువురు తెలిపారు మరికొందరిని పలకరిస్తేఅధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారులకు ఆ మహిళ మామూ లు ఇస్తుండడంతో గ్రామస్తులు చెప్పినప్పుడు పట్టుకోవడంపిటీ కేసు పెట్టి బైండోవర్ చేసి వదిలేయడంతో ఇప్పటికే నాలుగు సార్లు పైగా పట్టుకొని వేలల్లో బైండోవర్ రాస్తే ఆమె కట్టిమరి ఏకంగా ఇంట్లోనే బట్టి పెట్టి నాటుసార కాస్తుంది అని తెలిపారు అలాకాకుండా బైండ్ఓవర్ లక్షల్లో రాస్తే తప్ప ఆమెని హరి కట్టడం కష్టమని తెలుస్తుంది ఇలానే వదిలేస్తే మూడు నాలుగు గ్రామపంచాయతీలకి చేరిన గుడుంబా తయారీ కేంద్రాలు రాను రాను మండల వ్యాప్తంగా వ్యాపించి మళ్లీ గతంలో లాగానే మండలంలో గుడుంబా ఏరులై పారిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని పలువురు మేధావులు సిటిజెన్లు హెచ్చరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబాని ఇంట్లో తయారీ చేస్తున్న మహిళను పట్టుకొని పీడీ యాక్ట్ నమోదు చేసి గుడుంబాని అరికట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు...

**ఇంట్లోనే గుడుంబా కాస్తున్నారు : గ్రామస్తుడు రమేష్**



మా గ్రామంలో మళ్ళీ గుడుంబా గుప్పుమంటుంది అప్పట్లో ఎక్కడో వాగుల్లోనూ చేలలోను గుడుంబా తయారు చేసి విక్రయాలు చేసేవారు ఇప్పుడు ఏకంగా ఇంట్లోనే తయారు చేస్తున్నారు అంటే అధికారుల అండదండలు ఉండబట్టే కాస్తున్నారు అంటూ రమేష్ తెలిపారు

**ఎక్కడో కాదు సాక్షాత్తు సర్పంచ్ ఇంటి ఎదురు సందులోనే బట్టి ఉంది....?భానోత్ నాగేశ్వరరావు సిపిఎం టి జిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



మండలంలో ఇప్పుడిప్పుడే గుడుంబా మళ్ళీ గుప్పుమంటూ ప్రస్తుతానికి మా గ్రామానికి చేరుకొని గ్రామంలో కాస్తూ గ్రామానికి చెడ్డ పేరు తెస్తున్నారు అరికట్టవలసిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ నడి బొడ్డు లో మళ్ళీ సర్పంచ్ ఇంటి ఎదురు సందులో ఇంట్లోనే బట్టి పెట్టి మరిగుడుంబా కాస్తున్నారు అంటే ఆమెని ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో అర్థం కావడం లేదు అన్నారు ప్రస్తుతం గ్రామ సర్పంచులు ఎన్నికలు కూడా జరిగాయి గ్రామ గ్రామ సర్పంచిని కూడా ఎన్నుకోవడం జరిగింది అధికారులతో పాటు పంచా యతీ పాలకవర్గం మైన స్పందించి గ్రామంలో గుడుంబా నీ అరికట్టాలని తెలిపారు

## పంచాయతీల పనులలో నిర్లక్ష్యం వహించవద్దు

### పంచాయతీలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి ఎంపీడీవో శ్రీనివాసరావు

కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలలో నిర్వహించు పనుల విషయంలో పంచాయతీ సిబ్బంది కార్యదర్శి నిరక్ష్యం వహించవద్దని ప్రధానంగా పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల



పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ లో బుధవారం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో ముళ్ళ కంచెలను వ్యర్థ పదార్థాలను తొలగించారు అనంతరం నర్సరీ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి,మొక్కలు పెంచుట కోసం బ్యాక్ ఫిల్లింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీలో ప్రతిరోజు రహదారుల ప్రక్కన చెత్తాచెదారం తొలగించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా వీధిలైట్ల ఏర్పాటు చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పంచాయతీ పాలకవర్గం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటేశ్వరరావు, టి ఏ వసంత్, జిపి సెక్రెటరీ కృష్ణవేణి, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, ఎఫ్ ఏ సాయమ్మ తదితరులు పాల్గొని,ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్ మండల మహాసభను జయప్రదం చేయండి

### యూనియన్ మండల సభ్యులు

కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త:

సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో( గంగమ్మ తల్లి గుడి పక్కన) శుక్రవారం జరిగే టి యు డబ్ల్యు జే (ఐ జే యు) మండల మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్ లు కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు)



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ , యూనియన్ జిల్లాఅధ్యక్షులుఏనుగువెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిమైసా పాపారావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమాటేటి వేణుగోపాల్ , టి యు డబ్ల్యు జే (ఐ జేయు) జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావు లు పాల్గొంటారని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పౌష్టికాహారం భుజిస్తే రోగ నిరోధక శక్తి అధికం

### గోరువెచ్చని నీరు వినియోగించాలి ఆయుర్వేద వైద్యురాలు జీ. తన్మయి

కారేపల్లి: జనవరి8 ప్రభాతవార్త

ప్రతిరోజు మనం పౌష్టికాహారాన్ని భుజిస్తే శరీరంలో రోగ నిరోధక శక్తి అధికమవుతుందని తెలుపుతూ వేడి చేసి చల్లార్చిన గోరువెచ్చని నీరును త్రాగితే బాగుంటుందని ఆయుర్వేద వైద్యురాలు జీ తన్మయి అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పిహెచ్సి అందు గల ఆయుర్వేద వైద్యశాలలో గురువారం శీతాకాలంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు. సహజంగా మన శరీరతత్వం బట్టి తీసుకోవలసిన ఆహార పదార్థాలు సమపాళ్లలో వినియోగిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మనం వండుకునే కూరల్లో పసుపు వెల్లుల్లి అధికంగా వినియోగిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆహారం ఎప్పుడైనా వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని, చల్లారిన ఆహారం తీసుకోవడం



ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. చల్లటి వాతావరణం లో బయట తిరగకూడదని , చలిలో అత్యవసరమై ప్రయాణిస్తే , స్వెట్టర్,మఫ్లర్ లాంటివి ధరించాలన్నారు. ఈ కాలం ఎక్కువగా జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు వస్తాయని, అందుకే కాచి చల్లార్చిన గోరువెచ్చటి నీటిని తాగడం మంచిదన్నారు. శీతాకాలంలో మంచి పోషకాహారం, జీర్ణశక్తిని పెంచే ఆహారం తీసుకోవడం వల్ల, మన జీర్ణశక్తి పెరిగి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. రోగ నిరోధక శక్తి పెరగడం వల్ల మనకు ఎండాకాలంలో కూడా శక్తిని ఇస్తుందన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

### సర్పంచ్ భుల్లి, సూపర్వైజర్ రాధమ్మ

కారేపల్లి, జనవరి8. ప్రభాతవార్త..

రేణి మండలం, వెంకట్యా తండలో గిద్దవారిగూడెం టు అంగన్వాడి కేంద్రంలో గురువారం ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భుల్లి, సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ గర్భిణీలు కేంద్రానికి వచ్చి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. మహిళలు ఐసిడిఎస్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని క్లుప్తంగా వివరించారు. మహిళలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, పుష్పలత, సుజాత, ఆశా కార్యకర్త రాధ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గుర్తింపు కార్డుల పంపిణీ

### కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

రాజకీయాలు కులాలు వర్గాలకతీతంగా గిరిజనులు గిరిజనేతరులు ఒక కుటుం బం లాగా కలిసిమెలిసి ఆర్థికంగా బలోపే తం కావాలని మాజీ జెడ్పిటిసి,మాజీ డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం పం డితాపురం గ్రామంలోని కొండాయిగూ డెం మత్స్య శాఖ సహకార సంఘంలో నూతనంగా



గిరిజనులు సభ్యత్వం తీసు కున్నారు.ప్రభుత్వం వారిచే జారీ చేయబ డిన సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.అనంతరం మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికా ర్జున రావు అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్య క్షులు ధనియాకుల హనుమంతరావు తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మా ట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరి యా ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని,వారంతా ఐటిడి ఏ, మత్స్య శాఖ ద్వారా చేపలు పట్టడం వల విసరడం మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకోవడం జరిగిందని, అదే విధంగా ప్రతి సంవత్సరం చెరువుల లో చేప పిల్లల పోసి పెంచుకోవాలని, దీనికోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక రాయితీలు, భీమా సౌకర్యం,కల్పిం చిందని,కులాలు తెగలు,బేధాభిప్రాయా లు లేకుండా సంఘం సభ్యులంతా ఒక కుటుంబం లాగా ఆర్థికంగా అభివృద్ధి చే సుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కొమ్మినేని శ్రీను,సంఘం ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, డైరెక్టర్లు అయితనబోయిన వీరభద్రం,తురక బిక్షం, చల్ల పెద్ద నాగయ్య,చల్ల నరసింహారావు బండి బేగయ్య,చల్ల మల్లయ్య,బానోతు లక్ష్మ,ధరావత్ లాలు,అయితనబోయిన విటల్ రావు,శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,అయితనబోయిన నాగేశ్వర రావు,ధర్మ సోత్ కిషన్, ధర్మ సోత్ నాగే శ్వరరావు, భానోత్ వీరన్న,బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

### ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

### మాధవరం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్

కారేపల్లి జనవరి 8 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధానలక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా అని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. మండల పరిధిలోనిమాదారం గ్రామపంచాయతీ మొదటి పాలక వర్గ సమావేశం గురువారం నిర్వహించారుసర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రధానంగా



స్థానిక సమస్యల్నిసమస్యల్ని మన సమస్యగా భావించి ప్రజలకు సేవ అందించాలనీ దిశా నిర్దేశం చేశారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను అన్ని వర్గాల సహకారంతో చేపడతామన్నారు. గ్రామపంచాయతీలో వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదన్నారు.స్థానికప్రాథమిక పాఠశాలను పరిశీలించా నని విద్యార్థులకు మెరుగైన విద్య అందించేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగాపాఠశాల అభివృద్ధి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ కాంగ్రెస్ నేత అజ్మీర్ నరేష్ కుమార్ ఉప సర్పంచ్ మంగ లాలు వార్డ్ మెంబర్ మునీందర్ వార్డు సభ్యులు పాఠశాల సిబ్బంది చాగంటి నాగేశ్వరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర లో పశు వైద్య శిబిరం విజయవంతం

**గర్భకోశ వ్యాధుల పశువులకు చికి శిబిరాన్ని పర్యవేక్షించిన జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు**

**ప్రభుత్వ పశు వైద్య సేవలను సద్వినియో గం చేసుకోవాలి సర్పంచ్ అరెం అచ్చమ్మ**

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రా మంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించారు.ముచ్చర్ల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ సారధ్యంలో పశు వైద్య సిబ్బంది శిబిరం లో చూడు కట్టని,ఎదకు రాని,గర్భ కోశ వ్యాధులు



ఉన్న పశువులకు చికిచ్సేసి రైతులకు మందులు పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెం అచ్చ మ్మ,పశువైద్య,పశుసంవర్ధ శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాస్ రావు,గోపాల మిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు జాన్,ధర్మ పాల్గొన్నారు.రైతులు పశువుల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవా లని కోరారు.ప్రభుత్వ పశు వైద్య సేవలనుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానం పరిశుభ్రతను పాటిద్దాం

**ప్రగతి పథంలో పయనిద్దాం ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్**

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:

పారిశుధ్యమే ప్రగతికి సోపానమని కామే పల్లి మండలం రామకృష్ణాపురం పంచా యతీ సర్పంచ్ అజ్మీర ద్వాలి,ఉప సర్పం చ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు.గురువారం స్థానిక ముత్యాలమ్మ గుడి నుండి ఎస్సీ కాలనీ వరకు ప్రధాన రహదారికి ఇరువై పులా పెరిగివున్న పిచ్చి మొక్కలను,చెత్త,చెరంరం ను డోజర్ తో తొలగించి పరిశుభ్ర పరిచారు.పారిశుద్ధ్య పనుల్లో వారు స్వ యంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి ప్రగతి పథంలో పయనించాలని కోరారు.పంచాయతీ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిం చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.పంచాయితీని అన్ని రంగాల అభివృద్ధి పరిచేందుకు ఎంత మాత్రమూ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్షి ్మ,పాలకవర్గ సభ్యులు భాగం రంగారావు, అజ్మీర చిన్న, ఆర్కే పురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సూధన పు కోటయ్య,గ్రామ పెద్దలు పేరసాని ప్రసా ద్,పంచాయతీ సిబ్బంది వర్ల ఇసాక్, వీరు,జరపల దశరథ్,గ్రామస్తులు పాల్గొ న్నారు.



## ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

**ప్రత్యేక సిలబస్, నాణ్యమైన విజ్యిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తారని అన్నారు. ప్రత్యేక సెలబస్ ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నాణ్యమైన విద్య అందుతోందని యూనిఫాం, పుస్తకాలు వంటివి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఉచితంగా షూ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ స్కూళ్లలో పిల్లల నమోదు, హాజరు పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన.. పర్లపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. రోజు చదవడం, రాయడం తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పడమే కాకుండా విషయాన్ని అర్థం చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. బుధవారం బోధనను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

**జిల్లా జడ్జి శివకుమార్**

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:

హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా జడ్జి ఎస్. శివకుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలో గురువారం హెల్మెట్ ధరించడంపై అవగాహనా ర్యాలీని చేపట్టారు. జనవరి 5 నుండి 9 వరకు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్ సురక్షా అభియాన్, రహదారి భద్రత అభియాన్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టు ప్రాంగణం నుండి ఇందిరా గాంధీ కూడలి వరకు ప్లే కార్డులు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా రవాణా శాఖ,ట్రాఫిక్ పోలీస్ లు సంయుక్తంగా చేపట్టిన ర్యాలీ ని జిల్లా జడ్జి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ను తప్పక ధరించాలని, మోటారుకారు నడుపుతున్న వ్యక్తులు విధిగా సీట్ బెల్ట్ లను పెట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షి తంగా వాహనాలను నడపాలని కోరారు. రోడ్డు నియమాలను పాటించకపోవడంతో చాల మంది మరణిస్తున్నారని, కొంత మంది అంగవైకల్యము పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ కమిషనర్ పి. పురుషోత్తం,ట్రాఫిక్ ఏసిపి స్వామి, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, జనరల్ సెక్రెటరీ కే. అరుణ్ కుమార్, డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, పబ్లిక్ ప్రసిక్యూటర్లు గౌరు రాజిరెడ్డి, మంచికట్ల రాజేశం, సర్దార్ రవీందర్ సింగ్, శ్రీధర్ రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల సందర్శన

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. డైనింగ్ హాల్, కంప్యూటర్ గది, హాస్టల్ తదితర వసతులను పరిశీలించారు. విద్యార్థులు ఏ యే రంగాల్లో ఉత్సాహంగా ఉన్నారో వాటిలో శిక్షణ ఇప్పించేందుకు ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. సంగీతం, గానంలో మరింతగా శిక్షణ ఇవ్వాలని మ్యూజిక్ టీచర్ కు సూచించారు. పెయింటింగ్స్, అల్లికలు వంటి కళల్లో రాణిస్తున్న వారికి వివిధ సదుపాయాలు కల్పించాలని, అవసరమైన మెటీరియల్ సమకూర్చాలన్నారు. బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇందుకోసం ఒకేషనల్ టీచర్లను కేటాయించామని తెలిపారు. ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని, మార్కెటింగ్ పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్, సంగీత ఉపాధ్యాయుని సరళ పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయ చైర్మన్లు, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులతో సమీక్షి ంచారు. వెంకటేశ్వ రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధం లోపించకుండా చూడాలని,ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్, ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం

**పెనుబల్లి, జనవరి 08, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎడ్లబంజర లో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 14వ తేదీ వరకు జరగనున్న ఈ శిబిరంలో పరిసరాల ను శుభ్రం చేయడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం డ్రగ్స్ మీద అవేర్నెస్ కల్పించడం, బాల్య వివాహాల మీద అవగాహన కల్పించడం, ప్రత్యేక వైద్య పరీక్షలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నర్సింగ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జినుగు



రత్నాకర్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రాంబాబు, ఉపసర్పంచ్ సుబ్బారావు, ప్రవీణ్ కుమార్, కసరావు దుర్గ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో అంగన్వాడి పరిధిలో ఉన్న చిన్నారులకు  గురువారం సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్ చేతుల మీదుగా ఏకరూప దుస్తులు  పంపిణీ చేసి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు  మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను  తల్లులు ఉపయోగించుకోవాలని ప్రతిరోజు పౌష్టికాహారంను  తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లులదని పెంచాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో  అంగన్వాడి పర్యవేక్షకులు వెంకటమ్మ ,టీచర్లు ప్రభావతి



,మణెమ్మ, విజయలక్ష్మి  మ్మ, తల్లులు అంగన్వాడీ చిన్నారులు పాల్గొన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటించి తల్లిదండ్రుల మన్ననలు పొంది ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలని ప్రజా ప్రతినిధులు అంగన్వాడి ఉపాధ్యాయులను కోరారు.  తల్లులు ప్రతిరోజు ఉదయం అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలని కోరారు.

## పాఠశాలలకు పెన్నులు, ప్యాడ్లు వితరణ

**కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం, విశ్వనాథపురం, పాయపూరు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ముచ్చవరం పాఠశాల ఉపాధ్యాయులు షేక్ చాంద్ సాహెబ్ వారి కుమార్తె జన్మ దినోత్సవ సందర్భంగా  రాత పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, పెన్సిళ్ళు గురువారం పంపిణీ చేశారు .అనంతరం విద్యార్థినీ విద్యార్థుల మధ్య కుమార్తె  జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే అర్జున్ రావు, పాఠశాల సిబ్బంది నాగలక్ష్మి మ్మ, శ్రీలక్ష్మి, వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



.అనంతరం వారి  కుమార్తెకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యువత రోడ్డుపై పెరుగుతున్న నిరక్ష్య డ్రైవింగ్

**పాల్వంచ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:**

పట్టణాలు,గ్రామాలు అన్న తేడా లేకుండా రోజురోజుకు రోడ్లపై యువకులు ట్రాఫిక్ నిబంధనలను పక్కన పెట్టి త్రిబుల్ రైడింగ్, వేగవంతమైన డ్రైవింగ్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.హెల్మెట్ లేకుండా,లైసెన్స్ లేకుండా బైక్‌లు నడపడం వల్ల చిన్న తప్పిదమే ప్రాణాంతక ప్రమాదంగా మారుతోంది.ఒక్కసారి ప్రాణం పోయాక మళ్లీ తిరిగి రాదు.ఒక యువకుడి నిరక్ష  ్యం అతని కుటుంబ భవిష్యత్తునే అంధకారంలోకి నెట్టేస్తుంది.తల్లిదండ్రుల కలలు,కుటుంబ ఆశలు క్షణాల్లోనే



చెదిరిపోతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు శిక్షల కోసం కాదు.. ప్రాణాల రక్షణ కోసమే.వేగ నియంత్రణ, హెల్మెట్ వినియోగం,త్రిబుల్ రైడింగ్‌కు దూరంగా ఉండడం ప్రతి యువకుడి బాధ్యత.పోలీసులు,రవాణా శాఖ హెచ్చరికలను యువత గంభీరంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. యువకులారా..మీ ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయి.నేడు తీసుకునే జాగ్రత్తే రేపటి మీ కుటుంబ భవిష్యత్తుకు భరోసా.జర భద్రం యువకుల్లారా!

## బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులును సన్మానించిన... వగ్గెల పూజ

**- రాబోయేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని స్పష్టం**

**- పార్టీ తరపున అండగా ఉంటానని వ్యాఖ్యానించిన పూజ**

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 08,ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తీర్పుతో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులును భారత రాష్ట్ర సమితి పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గం నాయకురాలు వగ్గెల పూజ సన్మానించారు.అన్నపురెడ్డిపల్లి  మండలంలోని అబ్బుగూడెం,పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీల్లో వగ్గెల పూజ గురువారం పర్యటించారు.ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు కోసం



అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు,నాయకులను అభినందించి. గెలుపొందిన అభ్యర్థులను సన్మానించారు. గెలుపు ఓటములు సహజమని హితవు పలుకుతూ... ఓటమిపాలైన అభ్యర్థులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.అధికార పార్టీ దౌర్జన్యాలను ఎండగడుతూ... రాబోయే రోజుల్లో ఏర్పడేది. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో కష్టపడిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందని.భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పార్టీ కోసం పని చేయాలని కోరుతూ పార్టీ తరఫున అండగా ఉంటానని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరావు,వేముల హరీష్,కృష్ణా రెడ్డి,నున్నా గోపాలరావు,చెరుకూరి ప్రసాద్,కర్రి వెంకటేశ్వర్లు,బేతి శివ ,ఎస్కె బాజి,చెన్నారావు,హుస్సేన్,గాలిబ్,నాగేశ్వరరావు,ఆరిఫ్,అక్బర్, శివ,వెంకట్రావు,కార్తీక్,ఎర్రప్ప,జాన్ పాషా,మాలిన్,పలువురు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన కమీషనర్

**కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను కమిషనర్ రామచంద్రరావు  గురువారం పరిశీలించారు కేంద్రాలలో మౌలిక వసతులు పరిశీలన, నీటి వసతి, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, విశాలమైన గదులు తదితర సౌకర్యాలపై ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిషనర్  పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు .అనంతరం మున్సిపాలిటీ పరిధిలో  పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**- కల్లూరు సబ్ కలెక్టర్ యాదవ్**

**కల్లూరు, జనవరి 08, ప్రభాతవార్త:**



చౌక ధరల దుకాణములు నిర్వహణకు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కల్లూరు సబ్ కలెక్టర్  యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని సత్తుపల్లి లోని రాజీవ్ నగర్, ఏన్కూర్ లోని ఏన్కూర్ ,పెనుబల్లి  మండలంలోని రామచంద్రరావు బంజర, వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం, భరణిపాడు, కందుకూరు, లలో ఆ గ్రామాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణం నిర్వహణ కొరకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి  ఉత్తీర్ణత అయి ఉండి 18 సంవత్సరాలు నుంచి 40 సంవత్సరాలు లోపు వారు అర్హులని వారి పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని వివరించారు.

## క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో 60 మంది విద్యార్థులు ఎంపిక

**కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:**

మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో గ్రౌండ్ గురు కంపెనీ నిర్వహించినటువంటి జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండ్ చావా లక్ష్మీ  మ్మనారాయణ, హెచ్ఆర్ లు అర్పితా, బ్యూల రత్నకుమారి లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష  ్యంగా పెట్టుకున్నామని దానిలో భాగంగానే జాబ్ మేళా నిర్వహించినట్లు వారు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంత యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష  ్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఎంపికైన వారికి మూడు నెలలు ప్రొబిషన్ పిరియడ్ ఉంటుందని అనంతరం ఆరు లక్షల ప్యాకేజ్ ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాలో 250మంది విద్యార్థులు పాల్గొనగా గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్ ఆధారంగా 60 మందిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. తమ కళాశాల నందు రానున్న రోజుల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్పతి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ ఓ డి  లు మునీర్,  వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్  తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌కి ఘన సన్మానం

**- ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయులు**

**ఆళ్లపల్లి జనవరి 08 ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో మర్కోడు గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సుతారి రమాదేవి మర్కోడు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీలోనే సాలవతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అతిమారుమూల ప్రాంతమైన ఆళ్లపల్లి మండల కేంద్రంలో మర్కోడు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు అని మీ ఆధ్వర్యంలో మన మండలం



చాల వెనుకబడిన మండలమని మన మారుమూల గ్రామపంచాయతీని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మంచి పేరు తీసుకురావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సుతారి కృష్ణ మాజీ ఎంపీపీ పడిగే సమ్మయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామపంచాయతీ నర్సరీలో పనులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 8:**
మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీలో గురువారం మొక్కల పెంపకం కోసం నర్సరీలో పనులను ప్రారంభించారు. తొలకరి సీజన్ నాటికి పంచాయతీ పరిధిలోని రహదారులకు ఇరువైపులా, ప్రభుత్వ స్థలాలు, చెరువు కట్టలపైన, ఇళ్లలో నాటు ఎందుకు అవసరమైన మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అక్కుల నరసింహారావు, ఉప సర్పంచ్ గుమ్మడిదల శ్రీనివాసరావు, మండల పంచాయతీల అధికారి తులసీరాం,



పంచాయతీ కార్యదర్శి సుమ, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు నగేష్, మల్టీపర్పస్ వర్కర్స్ సుప్రీం, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ నాయకులు

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 08:**
మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామంలో ఎస్ సి కాలనీకి చెందిన కొంబత్తిని నర్సింహారావు అనారోగ్యంతో భధపడుతుండగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర రమేష్‌లు గురువారం బాధితుడిని కలిసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్దితి తెలుసుకున్నా అయన నరసింహారావు వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఆ



పార్టీ నాయకులు మేడిపల్లి వీర్రాజు,బోడ నరేష్, మేడిపల్లి శివ,దాసరి రాము,వాసు,క్రాంతి,శశి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే సమాచారం ఇవ్వాలి

**- మణుగూరు సిఐ పాటి నాగబాబు**

**మణుగూరు ప్రభాతవార్త జనవరి 08:**
ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే, అనుమానాస్పద వ్యక్తులు మీ గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మణుగూరు సిఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసి గ్రామం బుడుగులను సందర్శించి అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు.



ఎవరైనా అసాంఘిక శక్తులకు సహకారం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం గ్రామంలో దుప్పట్లు, ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమితి సింగారంలో విహెచ్ఎస్ఎన్సీ..

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08:**
మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గలసమితి సింగారం గ్రామంలో గురువారం ( విహెచ్ఎస్ఎన్ సీ) విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ సెంటర్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు పలు అంశాల పైన అవగాహన కల్పించారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని ,దోమ తెరలు ఉపయోగించాలని, పోషకాహారం తీసుకోవాలని , శరీరానికి తగిన వ్యాయామం చేసుకోవాలని , మానసిక వత్తిడి తగ్గించడానికి యోగా, ప్రాణాయామం చేయాలని సూచించారు.



అనంతరం సర్పంచ్ కలబోయిన మాధవరావును సన్మానించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నిశాంత్ రావు, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింత లు , కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08:**
లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో శుక్రవారం డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ ఎం. జె. ఎఫ్. గాజుల రమేష్ కుమార్ జన్మదినం సందర్భంగా మణుగూరు జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కు వితరణగా 25 కేజీల బియ్యంతోపాటు కూరగాయలు, నిత్యావసరాలు, పండ్లు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం అశ్వాపురంలోని శ్రీ సాయి నిలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ జోన్ చైర్ పర్సన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ కముజు చంద్రమోహన్, చింతపల్లి




రాంబాబు, లైన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్, మణుగూరు క్లబ్ సెక్రటరీ ఎం శ్రీనివాస రావు, కృష్ణ, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యంపేటలో ప్రజా బాట విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ములకలపల్లి, జనవరి 08 ప్రభాతవార్త :**




ములకలపల్లి మండల పరిధిలోని సత్యంపేట గ్రామంలో గురువారం ప్రజా బాట్ల కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ విద్యుత్ శాఖ పర్యవేక్షక ఎస్ఈ జి. మహేందర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామంలోని విద్యుత్ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు.ప్రజా బాటలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించారు. గ్రామంలోని హెచ్ టి మరియు ఎల్ టి విద్యుత్ లైన్లకు పూర్తిస్థాయిలో మెయింటెనెన్స్ పనులు చేపట్టారు. ప్రమాదకరంగా ఉన్న ఒక 15 కెవిఏ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటీఆర్ )ను గుర్తించి, దానిని సురక్షి తమైన ఎత్తుకు పెంచారు. సదరు ట్రాన్స్‌ఫార్మర్‌కు కొత్తగా హెచ్ జి మరియు ఎల్ టి ఫ్యూజ్ సెట్లను, అలాగే పటిష్టమైన ఎర్తింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. పీఎం జన్మన్ పథకంపై అవగాహన ఈ సందర్భంగా ఎస్ఈ మహేందర్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జాన్ మాన్ (పీఎంజెయుజిఏ) పథకం ద్వారా కొత్త విద్యుత్ కనెక్షన్లను ఎలా పొందాలో గ్రామస్తులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఎడిఈ రహీమ్ హుస్సేన్, ములకలపల్లి ఏఈ నరేష్, మందారం సర్పంచ్ గంపా సుజాత, విద్యుత్ శాఖ సిబ్బంది మరియు సత్యంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రాంతంలో అభివృద్ధి శూన్యం

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08:**




ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మణుగూరు ప్రాంతంలో అభివృద్ధి మాత్రం శూన్యమని, కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు ఉన్నంత ప్రేమ పేద ప్రజల అభివృద్ధిపై లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చూడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం సిపిఎం మణుగూరు మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో గుండి భీమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మణుగూరు ప్రాంతంలో సింగరేణి. బీటీపీఎస్. హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయని కానీ ఈ ప్రాంతం అభివృద్ధికి మాత్రం శూన్యం అన్నారు. ఈ మూడు సంస్థల నుంచి ఏ మాత్రం సిఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడట్లేదు అన్నారు.. సిఎస్ఆర్ నిధులు పక్క జిల్లాకు తరలిస్తున్నారని ఇక్కడ ఉన్న స్థానిక ప్రజాప్రతినిధి నిరక్ష ్యంల కారణంగానే సిఎస్ఆర్ నిధుల పక్కదారి పడుతూనే ఉన్నారు ఆదివాసి గ్రామాలు విద్య వైద్యం రహదారులకు ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు కూడా సరిగా ఖర్చు పెట్టట్లేదని మణుగూరు ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేసి నిర్వాసితులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నిర్వాసితులకు ఉపయోగపడే విధంగా సింగరేణి పని చేయట్లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లం రాజు, దామల్ల వెంకన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు కుంజరాజు, ఉప్పతలనరసింహారావు, కొంద్రు గౌరీ, పల్లపు నాగేశ్వరరావు, బూర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పుకు విద్యార్థులచే స్టాచ్ ర్యాలీ

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోస్ట్రాచ్ మార్చ్ ప్రోగ్రాము లో భాగంగా గురువారం బోనకల్ బస్సు స్టాండ్ సెంటర్ లో జ్యోతి వెలిగించి ర్యాలీ ని నిర్వహించారు డిప్యూటీ ఎస్ఓ సునీల్ రెడ్డి , మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి రమాదేవి , మండల విద్యాధికారి పుల్లయ్య , సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న ప్రారంభిచారు. బస్టాండ్ నుండి పంచాయతీ ఆఫీస్ నిర్వహించారుచేసారు. ది 17/1/26 నుండి 26/2/26వరకు గ్రామ స్థాయి నుండి మండల మరియు జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఆటలపోటీలు నిర్వహించబడును.కావున ఆశక్తి కలిగిన వారు పాల్గొన వలసినదిగా తెలియజేస్తున్నాము.పూర్తి వివరాలు గ్రామ పంచాయతి కార్యాలయములో



తెలుపబడును. మండల విద్యా అధికారి దామల పుల్లయ్య తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**- అవగాహన ర్యాలీలో జడ్జి దీప్తి వేముల**

**మధిర జనవరి 8 ప్రభాతవార్త :**

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నిలువరించవచ్చునని మధిర జూనియర్ జడ్జి దీప్తి వేముల అన్నారు. గురువారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శ్రీనిధి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో శ్రీనిధి డిగ్రీ కళాశాల లో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై దృష్టి సారించాలని, మోటార్ వాహనాల చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు మాట్లాడుతూ, యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో ముందుండాలని, వేగ నియంత్రణ చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జన్ను భద్రయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే




శిక్షలు, న్యాయపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శ్రీనిధి కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారాలని, రోడ్డు భద్రత విషయంలో అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. తదనంతరం, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మధిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, పోలీసులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని, రోడ్డు భద్రత నినాదాలతో పట్టణంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయవాదులు మరియు ఇతర ప్రముఖులు సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ అభివృద్ధి కమిటీల పేరుతో డ్రామాలు

**- రెండేళ్లుగా చేసిన అభివృద్ధి శూన్యం**

**- జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**మధిర జనవరి 8 ప్రభాతవార్త:**

రెండేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మధిర పట్టణాల్లో ఎన్నికల సమీపిస్తున్న వేళ అభివృద్ధి కమిటీ పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు డ్రామాలు చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ విమర్శించారు. గురువారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి రోజులలో మధిర పట్టణ అభివృద్ధిపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పథకాలపై మౌలిక వసతుల కల్పనలపై నివేదిక తీసుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు అన్ని పార్టీల నుండి రాజకీయాల కతీతంగా ప్రతిపాదనలు స్వీకరించిన అంశాలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని కమల్ రాజ్ అన్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కోసం శంకుస్థాపన చేసి ఏడాదిన్నర అయిందని, 10 కోట్లతో ట్యాంకుబండ్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారని ఈ పనులు అడుగు ముందుకు వేయలేదని అన్నారు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో ఉన్న రహదారులను పగలగొట్టి పనులను అర్ధంతరంగా వదిలి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మధిర మున్సిపాలిటీలో గత ప్రభుత్వ కాలంలో కోట్ల



రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని శాసనసభ ఎన్నికలకు ముందు మధిర అభివృద్ధికి కృషి చేస్తామని ఇచ్చిన హామీలను రెండేళ్లుగా విస్మరించిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మున్సిపాలిటీ ఎన్నికలకు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో కొత్తగా అభివృద్ధి కమిటీల పేరుతో వార్డుల్లో సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తూ మరో మారు ప్రజలను మభ్యపెట్టి మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మధిర పట్టణానికి సంబంధించి 100 కోట్ల రూపాయలను వెచ్చిస్తే పూర్తి స్థాయిలో డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని దీనికి భిన్నంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో చేపట్టిన పనుల వలన భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మరోమారు లబ్ధి పొందేందుకే అభివృద్ధి కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని వీరి మాటలు నమ్మవద్దని, ఈ నాయకులకు మధిర సమస్యలు తెలియవా అనేది గుర్తించాలని కమల్ రాజు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో నాయకులు చిత్తరు నాగేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, వై వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా డెయిరీ ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలి

**- పీడీ సన్యాసయ్య**

**ముదిగొండ ప్రభాతవార్త:**

మహిళా సంఘాల ప్రతి సభ్యురాలు తప్పనిసరిగా ఇందిరా డెయిరీ ప్రాజెక్టులో సభ్యత్వం కలిగి ఉండాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సన్యాసయ్య అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరా డెయిరీ పథకాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముదిగొండ స్త్రీ శక్తి భవనంలో సీసీలు, వివోఏలు, విజయ డెయిరీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరుగా డెయిరీని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా సభ్యులకు రూ.1 లక్ష 60 వేల వరకు, ఓసీ మహిళలకు రూ.1 లక్ష 40 వేల వరకు ప్రభుత్వం సబ్సిడీ అందించి రెండు



గేదెలను అందజేస్తుందని వివరించారు.ఇందిరా డెయిరీ ప్రాజెక్టులో చేరేందుకు ప్రతి మహిళా సంఘ సభ్యురాలితో రూ.2,100 సభ్యత్వ రుసుము వసూలు చేసి నమోదు చేయాలని సూచించారు. పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో విజయ డెయిరీ ఏపీఓ లక్ష్మణరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఏపీఓ రంగనాయకమ్మ, ఎంపీయం సూర్యనారాయణతో పాటు సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 08:**



ఈ నెల 9న పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించనున్నారని, పర్యటనను జయప్రదం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరుల తో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచిన సర్పంచులను పినపాక మండలంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 3:00 గంటలకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని సర్పంచు లను సన్మానించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికిసర్పంచులు, వార్డు సభ్యులు కుటుంబ సమేతంగా హాజరు కావాలని అన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న అండర్ 17 జాతీయ బాలుర కబడ్డీ పోటీలకు మంత్రి హాజరవుతారనికావున మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధసంఘ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నేడు మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

**- అభివృద్ధి కమిటీ నివేదికలపై సమీక్షించనున్న భట్టి విక్రమార్క**

**- వంద పడకల ఆస్పత్రి ఐటీ హబ్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల బిల్డింగ్ విషయమై చర్చించే అవకాశం**

**మధిర జనవరి 8 ప్రభాతవార్త:**



డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం పట్టణంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్న ఆయమధిర పట్టణ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో ఇటీవల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన సమస్యల వివరాలను చేపట్టవలసిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై కమిటీ సభ్యులతో కలిసి అధికారులతో సమీక్షించనున్నారు. అలాగే నిర్మాణం పూర్తయి ఇటీవల మరో ఆరు కోట్ల అంచనా తో మౌలిక అభివృద్ధి పనులు చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి భవనాన్ని ఆస్పత్రి ఆవరణలో మౌలిక సదుపాయాల పరిస్థితులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించనున్నారు. గతంలో ప్రకటించిన విధంగా మధిర పట్టణంలో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణానికి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హబ్ భవన నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ విషయమై రెవిన్యూ మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్షి ంచనున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసే సమావేశంలో అన్ని విభాగాల అధికారులతో ఆయన సమాలోచనలు చేయనున్నారు. అనంతరం మధిర మున్సిపాలిటీ కి త్వరలో జరగబోయే ఎన్నికలకు సంబంధించి పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం కానున్నారు. మున్సిపల్ ఎన్నికల కు పూర్తిస్థాయిలో రంగం సిద్ధమవుతున్న తరుణంలో రిజర్వేషన్ల ప్రక్రియతో పాటు వార్డుల వారి రిజర్వేషన్ల కేటాయింపు వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ ఆశావాహులైన అభ్యర్థుల విషయమై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. రేపు జరగనున్న డిప్యూటీ సీఎం పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడంతో అధికార యంత్రాంగం, మరోవైపు పార్టీ శ్రేణులు ఉత్కంఠత తో ఉన్నారు. కార్యక్రమాలు అనంతరం డిప్యూటీ సీఎం సాయంత్రం 5 గం.ల తర్వాత తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.